ఈనాడు తూర్పుగోదావరి

మంగళవారం సెప్టెంబరు 1, 2026 5

హనుమంతుడిపై రాధాగోపీనాథులు

రాజమహేంద్రవరం ఇస్కాన్ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. గౌతమఘాట్‌లోని మందిరంలో సోమవారం తెల్లవారుజామున 4.30 గంటలకు మంగళ హారతి, దర్శన హారతి, భాగవత ప్రవచనం, సాయంత్రం శ్రీరామ గాయత్రీ హనుమంత యజ్ఞం, ఆధ్యాత్మిక ప్రసంగం జరిగాయి. రాధాగోపీనాథులకు హనుమద్ వాహనంలో పల్లకీసేవ నిర్వహించారు.

–న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా సోఫియా

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(జీజీహెచ్) సూపరింటెండెంట్‌గా డాక్టర్ పి.సోఫియాను నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(డీఎంఈ) సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఇక్కడ సూపరింటెండెంట్‌గా పనిచేసిన డాక్టర్ కేపీవీ సుబ్రహ్మణ్యం ఉద్యోగ విరమణ చేశారు. డాక్టర్ సోఫియా జీజీహెచ్‌లో అనస్థీషియా విభాగం హెచ్‌వోడీగా ఉన్నారు.

కాసుల వేటలో.. కాలువకు గండ్లు..!

● అధ్వానంగా పోలవరం కుడి ప్రధాన కాలువ

ఈనాడు పరిశీలన

ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, దేవరపల్లి, గోపాలపురం, నల్లజర్ల : నదుల అనుసంధానంలో భాగంగా గోదావరి జలాలను కృష్ణాకు చేర్చడంలో కీలకంగా ఉన్న పోలవరం కుడి ప్రధాన కాలువ అనేక చోట్ల కోతకు గురైంది. పలు ప్రాంతాల్లో రివిట్ దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. గత పాలనలో అక్కడున్న మట్టిని తవ్వి తరలించడంపైనే దృష్టిసారించారు కానీ.. కనీస మరమ్మతులు చేయలేదు.

వైకాపా నిర్లక్ష్యపు పాలన వల్లే పోలవరం కాలువ అభివృద్ధికి నోచుకోలేదని కూటమి ప్రభుత్వంలోనైనా కాలువను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు. గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల పరిధిలో ఉన్న కాలువను 'ఈనాడు' బృందం పరిశీలించింది.

దేవరపల్లిలోని పోలవరం కాలువ వంతెనను ఆనుకుని 100 మీటర్ల దూరంలో ఏర్పడిన భారీ గండి ఇది.

గత వైకాపా హయాంలో ఈ కాలువ గట్టుపై చెట్లు, మట్టిపై అక్రమార్కుల కన్నుపడింది. జేసీబీ, ట్రాక్టర్ల ద్వారా వీటిని స్వాహా చేసి, సొమ్ములు చేసుకున్నారు.

సమస్య ఎక్కడెక్కడంటే...

● ఏలూరు జిల్లా పోలవరం మండలం నుంచి తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం గంగోలు మీదుగా ప్రవేశించి దేవరపల్లి, నల్లజర్ల మండలాల్లో పలు గ్రామాలను కలిపి, సుమారు 50 కి.మీ కాలువ ప్రయాణిస్తుంది.

యర్నగూడెం-కృష్ణంపాలెం వద్ద ధ్వంసమైన రివిట్‌మెంట్

● దేవరపల్లిలోని ప్రధాన రహదారి వంతెన ఆనుకుని ఉన్న పోలవరం కాలువ అంచు కుంగిపోవడంతో భారీ గండి ఏర్పడింది.

● సామిల్లుని ఆనుకుని పల్లంట్ల రహదారికి కలిసే ప్రాంతంలో తీవ్రంగా కోతకు గురైంది.

● సుబ్బరాయపురం, ధుమంతునిగూడెం, కృష్ణంపాలెం ప్రాంతాల్లో కాలువ గట్టుకు గండ్లు పడగా, యర్నగూడెంలోని పామాయిల్ కర్మాగారం వైపు నుంచి సంగాయిగూడెం రోడ్డుకు వచ్చే కాలువ గట్టు మార్గంలోని నాలుగైదు చోట్ల కోతకు గురై ప్రమాదకరంగా ఉంది.

● సంగాయిగూడెం నుంచి కృష్ణంపాలెం వచ్చే వైపు కాలువ అంచు జారిపోవడంతో గండ్లు దర్శనమిస్తున్నాయి.

● గోపాలపురం మండలం గంగోలులో గట్టు కోతకు గురికావడంతో వర్షపు నీరు, మట్టి భారీగా కాలువలోకి చేరుతోంది. రైతులు జలవనరుల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఇటీవల తాత్కాలిక మరమ్మతులు చేశారు.

● భీమోలు, గుడ్డిగూడెం, వేళ్లచింతలగూడెం, పెద్దాపురం, చెరుకుమిల్లి, చిట్యాల గ్రామాల్లో పలు చోట్ల గట్టు పూర్తిగా దెబ్బతింది.

● నల్లజర్ల మండలంలోని ఆవపాడు-నల్లజర్ల మధ్యలో కోతకు గురవడంతో అధ్వానంగా మారింది.

● నల్లజర్ల-అచ్చన్నపాలెం ప్రాంతాల్లో గట్టును గత సర్కారు హయాంలో మాయం చేయడంతో వర్షపునీరు కాలువలోకి ఉద్ధృతంగా ప్రవహిస్తూ.. అంచులు దెబ్బతింటున్నాయి.

● సింగరాజుపాలెం, ఆవపాడు, అనంతపల్లి, గ్రామాల్లోనూ కాలువ అంచులు కనిపించకుండా పోయాయి.

సాఫీగా.. సాగిపోయేలా..!

● పుష్కరాలకు ట్రాఫిక్ ఇక్కట్లు లేకుండా ప్రణాళికలు

– న్యూస్‌టుడే, కంబాలచెరువు(రాజమహేంద్రవరం)

గోదావరి పుష్కరాలకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రానున్నారు. పుణ్యస్నానాలకు వీలుగా జిల్లాలో 82 ఘాట్‌ల వద్ద ఏర్పాట్లు జరుగుతున్నాయి. రోజుకు దాదాపు 50 లక్షల మంది వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ సమయంలో వాహనాల క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ ఇక్కట్లు లేకుండా ఉండేందుకు పోలీసులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

ఎక్కడికక్కడ మళ్లింపు

☛ విశాఖ వైపు నుంచి రాజమహేంద్రవరం మీదుగా వెళ్లే భారీ వాహనాలను కాకినాడ జిల్లా కత్తిపూడి వద్ద కోస్టల్ కారిడార్ వైపు మళ్లించి... చించినాడ వంతెన, నరసాపురం మీదుగా పంపించనున్నారు. పుష్కరాలకు వచ్చే వాహనాలను మాత్రమే అనుమతిస్తారు.

☛ కత్తిపూడి నుంచి రాజమహేంద్రవరం వైపునకు వచ్చే కొన్ని వాహనాలను జగ్గంపేట నుంచి కాకినాడ వైపునకు, మరికొన్ని వాహనాలను మన్యం వైపునకు మళ్లించనున్నారు.

ప్రత్యేక జోన్లు

● ఘాట్‌లకు వెళ్లే మార్గాలను పాదచారుల జోన్లు, నో వెహికల్ జోన్లు, అత్యవసర వాహనాలు వెళ్లే జోన్లుగా విభజించనున్నారు. పార్కింగ్ స్థలాలు, శాటిలైట్ బస్టాండ్లు, హోల్డింగ్ ప్రాంతాలను గుర్తిస్తున్నారు. నగరం, బయట ప్రాంతాల్లో సుమారు 30 చోట్ల వాహనాల నిలిపేందుకు స్థలాలను ఎంపిక చేశారు

☛ పుష్కరాలకు వచ్చే వాహనాలను దివాన్‌చెరువు, లాలాచెరువు సమీపంలోనే నిలిపేసి, అక్కడి నుంచి ప్రభుత్వ వాహనాల్లో భక్తులను ఘాట్‌ల వద్దకు తీసుకొచ్చేలా ప్రణాళిక తయారు చేస్తున్నారు.

☛ విజయవాడ వైపు నుంచి రాజమహేంద్రవరం మీదుగా విశాఖ వైపునకు వెళ్లే వాహనాలను మచిలీపట్నం మీదుగా కోస్టల్ కారిడార్‌లోకి మళ్లిస్తారు.

క్షేత్రస్థాయిలో ఇలా..

■ ఆర్టీసీ బస్సులకు నగరంలోని పేపర్‌మిల్లు, లూథర్‌గిరి సమీపంలో బస్టాండ్లు ఏర్పాటు చేయనున్నారు. పేపర్‌మిల్లు రోడ్డు, సీతంపేట, ఆర్యాపురం, గోకవరం బస్టాండు, దేవీచౌక్, కంబాలచెరువు, జెండా పంజా రోడ్డు, మెయిన్‌రోడ్డు తదితర ప్రాంతాలన్నీ నో వెహికల్ జోన్‌గా ఉండనున్నాయి.

■ ఎంపిక చేసిన పాదచారుల జోన్లు మీదుగా భక్తులు కోటిలింగాలఘాట్, పుష్కరఘాట్‌కు నడిచి వెళ్లాల్సి ఉంటుంది.

రద్దీ నియంత్రణపై దృష్టి

◆ ఒకేసారి ఎక్కువ మంది భక్తులను ఘాట్‌ల వద్దకు పంపకుండా నియంత్రణ చర్యలు అమలు చేయనున్నారు. దాదాపు మూడు వేల మంది సామర్థ్యంతో హోల్డింగ్ ప్రాంతాలను సిద్ధం చేయనున్నారు.

మళ్లీ మేత ధరల పెంపు పిడుగు..!

కిలోకు రూ.14 పెంచాలనే ప్రతిపాదనపై ఆందోళన

న్యూస్‌టుడే, అల్లవరం

అసలే తీవ్ర సంక్షోభంలో ఉన్న ఆక్వా రంగంపై మరో పిడుగు పడనుందనే సంకేతాలతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల మేతల తయారీ కంపెనీలు కిలోకు రూ.12 వరకు పెంచాయి. దీనిపై ఆక్వా సాగుదారుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో జూన్‌లో ముఖ్యమంత్రి స్పందించి పెంపును రూ.8కు పరిమితం చేశారు. రెండు నెలలు గడవకముందే కిలోకు మళ్లీ రూ.14 వరకు పెంచే విధంగా తయారీ దారులు ప్రభుత్వం ముందు ప్రతిపాదన పెట్టారు. ఏడాదిలో మూడు నుంచి నాలుగు సార్లు మేత ధరలు పెరుగుతుండటం ఆక్వా రైతులను కలవరానికి గురి చేస్తోంది. ఒకసారి పెరిగితే తగ్గే అవకాశం లేదు. రొయ్యల ధరలు మాత్రం మార్కెట్‌లో ఉత్పత్తుల లభ్యత ఆధారంగా పెరుగుతూ, తగ్గుతూ ఉంటున్నాయి. ఈ ధరలను మాత్రం స్థిరీకరించడం లేదు.

● కిలో 100 కౌంట్ రొయ్యల ఉత్పత్తికి రైతుకు రూ.250 నుంచి రూ.280 వరకు ఖర్చవుతుంది. మార్కెట్లో ఉత్పత్తి తక్కువగా ఉంటే గరిష్ఠంగా రూ.270 ధర పలుకుతోంది. ఉత్పత్తి ఎక్కువగా ఉంటే ధరలు అమాంతం తగ్గించేసి రూ.230 వరకు తీసుకువచ్చేస్తున్నారు. శనివారం ఓడలరేవు వచ్చిన మత్స్యశాఖ రాష్ట్ర కమిషనర్ రామశంకర్‌నాయక్ ధరలపై పెంపుపై స్పందిస్తూ కంపెనీలు ప్రతిపాదించినంత పెరగపోవచ్చని అన్నారు.

చోదకా... మారవా ఇక..!

రాజమహేంద్రవరం పుష్కరాల రేవు కూడలిలో ద్విచక్రవాహనంపై ఏకంగా ఆరుగురు ప్రయాణిస్తున్న వైనం ఇది. నగరంలో ఇటీవల ఇలాంటి ప్రయాణాలు పరిపాటిగా మారుతున్నాయి. ఏ మాత్రం రహదారి నిబంధనలు పాటించకుండా కొందరు నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు.

–న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

రక్తపోటు.. చక్కెర కాటు..!

ఈనాడు, రాజమహేంద్రవరం: మారుతున్న జీవన శైలి. ఆహార అలవాట్లు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. రెండు పదుల వయసు దాటక ముందే రక్తపోటు, మధుమేహం దరి చేరుతుంటే.. మహిళలకు క్యాన్సర్ ముప్పు వెంటాడుతోంది. జీవన శైలిలో ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఆయా కుటుంబాలు పెను ప్రమాదంలో పడతాయని తాజాగా చేపట్టిన ఎన్‌సీడీ 4.0 సర్వే హెచ్చరిస్తోంది.

ఇదీ పరిస్థితి...

● జిల్లాలో గతేడాది సెప్టెంబరు 17 నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకు వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఎన్‌సీడీ సర్వే 4.0 చేపట్టారు.

● ఇప్పటి వరకు 5,62,079 (73.93 శాతం) కుటుంబాలను స్క్రీనింగ్ చేయగా, అందులో 18 ఏళ్లకు పైగా ఉన్న వారు 14,35,120 (86.50 శాతం) మంది ఉన్నారు. వీరిలో రక్తపోటుతో 2.37 లక్షలు , మధుమేహంతో 1.95 లక్షల మంది బాధపడుతున్నారు.

● దాదాపు లక్షన్నర మందికి వివిధ క్యాన్సర్ అనుమానిత లక్షణాలున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు.

ఏ సమస్యతో ఎంత మంది బాధపడుతున్నారంటే..

అనారోగ్య సమస్య	నిర్ధారణ అయినవి	అనుమానితులు
రక్తపోటు (బీపీ)	2,37,634	41,724
మధుమేహం (సుగర్)	1,95,373	44,897
నోటి క్యాన్సర్	672	48,332
రొమ్ము క్యాన్సర్	920	28814
గర్భాశయ ముఖద్వార క్యాన్సర్	700	41,441

అవగాహన సదస్సులు అవసరం

ప్రజలను వెంటాడుతున్న దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం నుంచి తప్పించేందుకు పాఠశాల స్థాయి నుంచి అవగాహన సదస్సులు నిర్వహించాలి. వ్యాయామం, యోగా వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరించాలి. జిల్లాలో దాదాపు 41 వేల మంది మహిళలు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ అనుమానిత లక్షణాలతో ఉన్నారు.

మతం మార్పించాడు.. నరకం చూపించాడు

▶ కాకినాడ ఎస్పీ కార్యాలయంలో భర్తపై మహిళ ఫిర్యాదు

▶ అతడి చేతిలో మరో అయిదుగురూ బాధితులేనని వెల్లడి

ఈనాడు, కాకినాడ: కాకినాడకు చెందిన పంచాయతీరాజ్ ఏఈ టి.నూకరాజు కుటుంబం సామూహిక ఆత్మహత్య ఘటన మరువక ముందే మరో యువతి తాను కూడా తన భర్త ద్వారా బలవంతపు మతమార్పిడికి గురయ్యానని కాకినాడ ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. జగన్నాథపురానికి చెందిన గౌస్ మొహిద్దీన్ తనను పెళ్లి చేసుకుని వేధింపులకు గురిచేయడమే కాక మరో అయిదుగురు హిందూ మహిళలను ఉచ్చులోకి లాగి సహజీవనం చేస్తూ మతమార్పిడికి పాల్పడ్డాడని అతని భార్య ఉమల్ ఖైర్ అలియాస్ బాలరమ్య ఆరోపించారు. సోమవారం భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు చిలుకూరి రామ్‌కుమార్‌తో కలిసి ఎస్పీ బిందుమాధవ్‌కు ఫిర్యాదు చేశారు. మొహిద్దీన్ నుంచి రక్షణ కల్పించాలని, కఠినంగా శిక్షించాలని కోరారు.

కుమార్తె బాలరమ్యకు బొట్టు పెడుతున్న తల్లి

ఇష్టం లేకుండా మతం మార్పించి..

'నా పేరు శిరివూరి బాలరమ్య. జగన్నాథపురంలో డిగ్రీ చదువుతున్నప్పుడు మొహిద్దీన్‌తో పరిచయం. తల్లిదండ్రుల ఇష్టానికి వ్యతిరేకంగా మటన్ దుకాణం నడిపే మొహిద్దీన్‌ను ఎనిమిదేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నా. రెండు నెలలకే అతని వేధింపులు మొదలు.. బలవంతంగా మాతమార్పిడి చేయించి షేక్ ఉమల్ ఖైర్‌గా నా పేరు మార్చాడు. కుమార్తె పుట్టిన తర్వాత నన్ను తీవ్రంగా హింసించడంతో స్థానిక పెద్దలకు చెప్పినా అతనిలో మార్పులేదు. నేను చూస్తుండగానే అయిదారుగురు మహిళలతో సహజీవనం చేశాడు. అడిగితే ఏడుగురిని చేసుకున్నా అడిగేవారు లేరని, దిక్కున్నచోట చెప్పుకోమని తీవ్రంగా కొట్టాడు. అతని నుంచి ఓసారి తప్పించుకుని వెళ్లినా వెతుక్కుంటూ వచ్చి కత్తులు దూశాడు. ఇతనికి భయపడి దూరంగా ఉంటున్న మా తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ రెండో అమ్మాయినీ వేధిస్తానని బెదిరించాడు. అతనితో సన్నిహితంగా తిరిగిన ఓ యువతిని కత్తితో గాయపర్చడంతో గతంలో 20 రోజులు రిమాండ్‌లో పెట్టి రౌడీషీట్ తెరిచారు. ఇటీవల మరో ఎస్సీ యువతిని వేధించగా ఆమె ఫిర్యాదుతో ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నాడు. దీంతో ధైర్యం చేసి ఫిర్యాదు చేయడానికి వచ్చాను.' అంటూ బాలరమ్య వాపోయారు.

● ఎస్పీ కార్యాలయం ఎదుటే తన తల్లితో నుదుటిపై బొట్టు పెట్టించుకుని తాను తిరిగి హిందూ మతంలోకి వచ్చినట్లు బాలరమ్య ప్రకటించారు.

● లవ్ జిహాద్‌ను తలపించేలా జరుగుతున్న బలవంతపు మతమార్పిడిలపై లోతైన దర్యాప్తు చేయాలని భాజపా నేత రామ్‌కుమార్ పోలీసులను కోరారు.

పడిగాపుల ప్రయాణం..!

● రైళ్ల ఆలస్యంతో ప్రయాణికుల అవస్థలు

వీఎల్‌పురం, న్యూస్‌టుడే: సమయానుకూలంగా రైళ్లు నడవక.. ప్రయాణం ముందుకు సాగక.. సకాలంలో గమ్యస్థానాలకు చేరలేక సోమవారం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలురైళ్లు ఆలస్యంగా నడవడంతో చిన్నపిల్లలు, వృద్ధులతో జిల్లాలోని ఆయా రైల్వే స్టేషన్లలో గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. అత్యవసర పనులపై వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన వారు అవస్థలు పడ్డారు.

నవాబ్‌పాలెం వద్ద రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడంతో కిందకు దిగిన ప్రయాణికులు

గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో..

కొవ్వూరు రైల్వేస్టేషన్ వద్ద సోమవారం ఉదయం గూడ్స్ రైలు పట్టాలు తప్పిన ఘటనతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అటు విజయవాడ, ఇటు విశాఖపట్నం వైపు వచ్చే రైళ్లు గంట నుంచి నాలుగు గంటలపాటు ఆలస్యంగా నడిచాయి. మరికొన్ని ఏడు గంటలకు పైగా ఆలస్యం కావడం గమనార్హం. ఇంకొన్నింటిని స్థానిక స్టేషన్‌లో నిలిపేయడంతో ప్రయాణికులు అసహనానికి గురయ్యారు. రైళ్ల సమాచారం ఎప్పటికప్పుడు ప్రయాణికులకు తెలియజేసేందుకు ఒకటో ప్లాట్‌ఫామ్‌పై సహాయ కేంద్రం ఏర్పాటు చేశారు

ఏయే రైళ్లు..ఎంతెంత ఆలస్యమయ్యాయంటే..

● చెంగల్పట్టు జంక్షన్ నుంచి ఉదయం 6.48 గంటలకు రావాల్సిన కాకినాడ పోర్టు సర్కారు ఎక్స్‌ప్రెస్ ఉదయం 8.12 గంటలకు వచ్చింది.

● ఉదయం 7.48 గంటలకు రావాల్సిన టాటానగర్ ఎక్స్‌ప్రెస్ 11.30కు, 7.55కు రావాల్సిన అనకాపల్లి ఏసీ ఎక్స్‌ప్రెస్ 12.08 గంటలకు వచ్చాయి.

● రత్నాచల్ సూపర్‌ఫాస్ట్ ఉదయం 8.03కు చేరాల్సి ఉండగా.. మధ్యాహ్నం 12.19కు వచ్చింది.

రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్‌లో..

ఎక్కువసేపు నిలిచి

☛ ఉదయం 9.53కు రావాల్సిన మైసూర్ ఎక్స్‌ప్రెస్ 10.43కు రాగా.. దీనిని ఒకటో నంబరు ప్లాట్‌ఫామ్‌పై సుమారు గంటపాటు నిలిపేశారు.

☛ హజ్రత్‌నిజాముద్దీన్ స్వర్ణజయంతి ఎక్స్‌ప్రెస్ 11.08కు రావాల్సి ఉండగా.. 12.16కు వచ్చింది. దీనిని ఒకటో నంబరు ప్లాట్‌ఫామ్‌పై గంటపాటు నిలిపారు.

☛ విశాఖపట్నం నుంచి ఉదయం 10.43కు రావాల్సిన సింహాద్రి ఎక్స్‌ప్రెస్ 11.52కు రాగా 15 నిమిషాలకు పైగా నిలిపారు.

☛ సంత్రాగచ్చి జంక్షన్ నుంచి ఉదయం 6.43కు ఇక్కడకొచ్చే తిరుపతి వారాంతపు రైలు ఏడు గంటలకుపైగా ఆలస్యంగా వచ్చింది. మధ్యాహ్నం 2.04కు వచ్చిన దీనిని పావుగంట ఒకటో ప్లాట్‌ఫామ్‌పై నిలిపేశారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు : కలెక్టర్

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కీర్తి చేకూరి హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో సిబ్బంది సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు తప్పనిసరిగా ఉండి ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రజల సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. సిబ్బంది హాజరు, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారా? లేదా? అనేది సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. విధులకు గైర్హాజరు కావడం, నిర్ణీత సమయాల్లో ప్రజలకు అందుబాటులో లేకపోవడం, పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయడం వంటి అంశాలను తీవ్రంగా పరిగణిస్తామన్నారు.

WANTED DOCTORS
We Require Full time Specialist Doctors MD, MS or Diploma in a Reputed Hospital in Rajahmundry.
If Interested Please Contact:
Dr. Subhash
Bommana Hospitals Rajahmundry
✆ 99665 30364

మిన్నకుంటే మూల్యం చెల్లించాల్సిందే

ప్రజాఫిర్యాదులను నిర్లక్ష్యం చేసే అధికారులకు నోటీసులు

ఈనాడు, రాజమహేంద్రవరం: ప్రజల వినతులపై ప్రతి వారం అన్ని స్థాయిల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ను ప్రభుత్వం నిర్వహిస్తున్నా, కొందరు అధికారుల నిర్లిప్తతతో సత్వర న్యాయం జరగడం లేదు. ప్రతి అర్జీని క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు తప్పనిసరిగా పర్యవేక్షించాలని ప్రతి వారం కలెక్టర్ ఆదేశిస్తున్నా.. అమలులో ఇంకా లోపాలే.

● జిల్లాతోపాటు, రాష్ట్రస్థాయిలోనూ ప్రతి వారం నిర్వహించే పీజీఆర్ఎస్‌పై ఆడిట్ చేస్తూ.. శాఖలవారీ నివేదికలు పంపిస్తూ, చర్యలకు సిద్ధమవుతున్నారు.

● రాష్ట్రస్థాయి ఆడిట్, 1110 కాల్ సెంటర్ ద్వారా గుర్తించినవారికి షోకాజ్ నోటీసుల జారీతో పాటు.. సంబంధిత అర్జీలు, కార్యాచరణ నివేదిక (ఏటీఆర్)తో బుధవారం కలెక్టరేట్‌కు రావాలని జిల్లా యంత్రాంగం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రజలిచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాల్సిందేనని, సాధ్యం కాకుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.

కలెక్టరేట్‌కు వెళ్లి వివరణ ఇవ్వాల్సిన వారు..

● తహసీల్దార్ (గోకవరం) : ఇనాం భూమిని జిరాయితీగా మార్పు చేయాలని అర్జీ వస్తే దానిని ఆర్డీవోకు పంపించి మిన్నకున్నారు.

● తహసీల్దార్ (రాజానగరం) : వాసాల జగదీష్ అనే వ్యక్తి ఇచ్చిన అర్జీ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంది.

● డిప్యూటీ ఎంపీడీవో (రాజానగరం) : స్థానికంగా వీధి దీపాలు వెలగడం లేని ఫిర్యాదు వచ్చినా ఇప్పటికీ పరిష్కరించలేదు.

● డిప్యూటీ ఎంపీడీవో (దేవరపల్లి) : ఆర్ అండ్‌బీ రహదారిపై ఆక్రమణలున్నాయని, తొలగించాలని వినతి వచ్చినా చర్యలు లేవు.

● డీపీవో : బిక్కవోలు మండలంలోని గోలింగేశ్వర ఆలయ ప్రాంతంలో ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోలేదు.

● కానూరు పంచాయతీ కార్యదర్శి కాలువల్లో మురుగు సమస్యకు శాశ్వత చర్యలు తీసుకోలేదు.

● బొమ్మూరు పోలీస్‌ష్టేషన్ (ఎస్‌హెచ్‌వో) ఓ ఎఫ్ఐఆర్ సరిగా వేయలేదు.

● జలవనరుల శాఖకు సంబంధించిన ఆక్రమణలపై ఎస్ఈ దృష్టికి తెలియజేసినా స్పందన లేదు.

అర్జీలపై ప్రభుత్వ ఆడిట్.. ఫలితమిలా

అర్జీలు	– 33,933
ఆడిట్ చేసినవి	– 31326
ప్రజల సంతృప్తి	– 22,066 (70.44 శాతం)
ప్రజల అసంతృప్తి	– 9,260 (29.56 శాతం)

● అర్జీల ఆధారంగా సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే ఎత్తినవారు 21,330 (68.09 శాతం), పట్టించుకోనివారు 9,996 (31.91 శాతం)

పీజీఆర్ఎస్‌కు 164 వినతులు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన జిల్లాస్థాయి పీజీఆర్ఎస్, రెవెన్యూక్లినిక్‌కు కలిపి 164 అర్జీలు వచ్చాయి. వీటిలో సర్వే లోపాలు, సరిహద్దుల నిర్ధారణ సమస్యలు, ఆక్రమణలు, భూకబ్జాలు, 22ఏ జాబితా నుంచి భూముల తొలగింపునకు అభ్యర్థనలకు సంబంధించిన వినతులే 65 ఉన్నాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి 41, హోంశాఖకు 22, పురపాలక పరిపాలన పట్టణాభివృద్ధి 10, పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆరు చొప్పున అర్జీలు వచ్చాయి. ప్రజల నుంచి కలెక్టర్ కీర్తి చేకూరి, సహాయ కలెక్టర్ ఆదిత్యశర్మ, డీఆర్వో భాస్కర్‌రెడ్డి, డీఎస్పీ శివప్రియ వినతులు స్వీకరించారు.

కలెక్టరేట్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

వెరికోస్ వెయిన్స్
ఉచిత శిబిరం
12 సెప్టెంబర్, 2026 (ఉ॥ 9 గం॥ నుంచి సా॥ 5 గంటల వరకు)
ఉచితం
డా. నితిన్ రిమ్మలపూడి
కన్సల్టేషన్ & వెనస్ డాప్లర్ స్కాన్
విలువ ₹ 5000/-
డెల్టా హాస్పిటల్స్
deltahospitals.com
వెంకటేశ్వర నగర్, రాజమండ్రి.
రిజిస్ట్రేషన్ కోసం కాల్ చేయండి:
85230 44338

హార్దిక శుభాకాంక్షలు
KIMS హాస్పిటల్, రాజమండ్రిలో Medical Gastro Enterologist Consultant గా జాయిన్ అవుతున్న డా॥ N.స్నేహిత MD, DM (Medical Gastroenterology) Fellow in Advance Endoscopy గార్కి మా హార్దిక శుభాకాంక్షలు
Dr. D.R.C. జోగారావు MBBS., D.CH. - Dr. D.సంధ్యాదేవి MBBS., DGO
Dr. D.మనోజ్, MD., (Pediatrics), F.N.N.F.F. P.G.C.
Dr. P.D.S.వెంకట్, M.S., (Ortho)
Dr. D.మృదుల, M.D., (Obg) MRCOG (UK), ప్రాన్సి, సితార, మాన్య

(c) eenadu

ఆర్టీసీ డీపీటీవోగా ఉదయ్ వెంకట్‌మనోహార్

ఐ.పోలవరం: ఆర్టీసీ జిల్లా ప్రజారవాణా అధికారి(ఇన్‌ఛార్జి డీపీటీవో)గా మేడిశెట్టి ఉదయ్‌వెంకట్‌మనోహార్‌ను నియమిస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం కాకినాడ ఇన్‌ఛార్జి డీపీటీవోగా పనిచేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు రానున్నారు. ఇప్పటివరకు జిల్లాలో డీపీటీవోగా బాధ్యతలు నిర్వహించిన వై.ఎస్.ఎన్.మూర్తి ఉద్యోగవిరమణ చేశారు. ఈయన స్థానంలో ఇన్‌ఛార్జి డీపీటీవోగా బాధ్యతలు స్వీకరించనున్న ఉదయ్‌వెంకట్ మనోహార్ గతంలో రామచంద్రపురం డిపోలో ఆర్టీసీ కార్గో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్(కమర్షియల్)గా, రాజోలు, అమలాపురం, కాకినాడ డీఎంగా పనిచేశారు.

వాడపల్లి క్షేత్రంలో నేటి పూజలు

● కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరుని ఆలయంలో మంగళవారం ఉదయం 5 గంటలకు ప్రభాతసేవ, మేలుకొలుపు, వేంకటేశ్వర సహిత లక్ష్మీఐశ్వర్య హోమం, ద్రవిడ వేదపారాయణం, నివేదన ● 6 గంటలకు గోపూజ, అష్టోత్తర నామార్చన పూజలు, దర్శనాలు ప్రారంభం. ● మధ్యాహ్నం ఒంటి గంట నుంచి విరామం, 4 నుంచి మళ్లీ దర్శనాలు ప్రారంభం. ● సాయంత్రం 6 గంటలకు అర్చన, 7.30 గంటలకు నైవేద్యం. 8 గంటలకు పవళింపు సేవ. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

అయినవిల్లికి పోటెత్తిన భక్తజనం

సంకటహర చతుర్థి పర్వదినం సందర్భంగా సోమవారం అయినవిల్లి సిద్ధివినాయకస్వామి ఆలయం భక్తులతో పోటెత్తింది. పెద్దఎత్తున విచ్చేసి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. లక్ష్మీ గణపతి హోమంలో పాల్గొన్నారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. వివిధ రుసుముల ద్వారా ఆలయానికి రూ.3,91,368 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

సినిమా చెట్టు.. పట్టించుకుంటే ఒట్టు



ఆ మామిడి చెట్టు కింద సీతారామయ్య గారి మనవరాలు వంటి ఎన్నో ఉత్తమ చిత్రాలు రూపుదిద్దుకున్నాయి. ఈ ప్రాంతంలో సినిమా చిత్రీకరణకు వచ్చిన డైరెక్టర్లు సెంటిమెంట్‌గా ఇక్కడ ఒక్కసీన్ అయినా తీయకమానరు. అలాంటిది నేడు నిర్లక్ష్యం కారణంగా స్థానిక బ్యాంక్ కెనాల్ లాకుకు ఆనుకుని ఉన్న ఈ చెట్టు నీటి ఒరవడికి చుట్టూ మట్టి కొట్టుకుపోయింది. వేర్లు బయటపడి ప్రమాదకరంగా ఉంది. గట్టు పటిష్ఠం చేయాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఇరిగేషన్ ఏఈ సాయిమాధవ ప్రసన్న వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

సత్యదేవుని సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యనారాయణ స్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.రమేష్ సోమవారం దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామిని దర్శించుకుని పూజలాచరించిన అనంతరం న్యాయమూర్తి దంపతులకు వేదపండితులు ఆశీస్సులు అందించారు. డిప్యూటీ కమిషనర్ బాబూరావు సత్యదేవుని చిత్రపటం, స్వామి ప్రసాదం అందించారు.

రుణాలను సక్రమంగా వినియోగించుకోవాలి

మగ్గం వర్క్ చేస్తున్న మహిళలతో మాట్లాడుతున్న సెర్ప్ సీఈవో కరుణ

నిడదవోలు, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న రుణాలను సక్రమంగా వినియోగించుకుని స్వయం ఉపాధి పొందడంతోపాటు, ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి(సీఈవో) వాకాటి కరుణ కోరారు. మండలంలోని పురుషోత్తపల్లిలో పందలపర్రుకు చెందిన శ్రీరామ దుర్గా డ్వాక్రా సంఘ సభ్యురాలు జల్లేపల్లి లక్ష్మీనాగ నిర్వహిస్తున్న మగ్గం వర్క్, బోటిక్ యూనిట్‌ను ఆమె సోమవారం పరిశీలించారు. మహిళా సంఘాల సభ్యులకు రుణ సదుపాయాలు కల్పించడం మాత్రమే కాకుండా వాటిని ఆదాయం సమకూర్చే స్థిరమైన జీవనోపాధి కార్యక్రమాలకు వినియోగించేలా ప్రోత్సహించాలని, ప్రతి సభ్యురాలికి అవసరమైన మేరకు ఏసీఎల్‌పీ ప్రకారం సకాలంలో రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, మహిళా పారిశ్రామికవేత్తల యూనిట్ల గ్రౌండింగ్‌పై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ప్రతి సభ్యురాలు 'మన డబ్బులు-మన లెక్కలు' యాప్‌ను తప్పనిసరిగా చరవాణిలో నమోదు చేసుకుని ఆర్థిక లావాదేవీలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. మహిళలు స్వయం ఉపాధి పొందడంతోపాటు మరికొంత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగి ఆర్థికంగా స్వావలంబన సాధించేలా సెర్ప్ సిబ్బంది నిరంతరం మార్గదర్శకత్వం, సహకారం అందించాలని ఆమె స్పష్టం చేశారు. లక్ష్మీనాగతో మాట్లాడి యూనిట్ నిర్వహణపై ఆరా తీశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ బి.నగేష్, అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ వై.సత్యంనాయుడు, డీపీఎం ఎల్‌హెచ్ హేమంత్, ఏపీఎం మహాలక్ష్మి, మండల సమాఖ్య అధ్యక్షురాలు నల్లూరి పుష్పావతి, సీసీ మరడాని అరుణ పాల్గొన్నారు.

ఆధార్‌కు తాళం వేయడం తెలుసా..?

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

మీ కోసం

సైబర్ నేరాల నియంత్రణ, వ్యక్తిగత వివరాల గోప్యతకు ఆధార్‌కు తాళం వేయడం ఎంతో ఉపయోగపడుతుంది. తరచుగా సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతాలో నిల్వలు ఖాళీ చేస్తున్న ఘటనలు చూస్తున్నాం. అలాంటి నేరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆధార్‌పై దృష్టిపెట్టి దాన్ని లాక్ చేసుకోవడం మంచిది. దీనివల్ల మీ వ్యక్తిగత వివరాలు నేరగాళ్ల చేతికి చిక్కవు. అలాగే దుర్వినియోగం చేయడానికి వీలుండదు.

ఏం చేయాలంటే..

ఆధార్‌కు తాళం వేయడానికి మీ చరవాణిని ఉపయోగించుకోవచ్చు. ముందుగా మై ఆధార్ యాప్‌లోకి వెళ్లాలి. హోం పేజీలో కనిపించే ఆధార్ లాక్, అన్ లాక్ యూఐబీ బటన్ ఎంపికచేయాలి. ఆధార్‌లోని 12 అంకెలు, పూర్తి పేరు, పిన్‌కోడ్, సెక్యూరిటీ కోడ్ నమోదు చేయాలి. అనంతరం సెండ్ ఓటీపీపై క్లిక్‌చేస్తే రిజిస్టర్ ఫోన్ నంబరుకు ఓటీపీ వస్తుంది. ఆ నంబర్‌ను నమోదుచేస్తే ఆధార్ లాక్ అవుతుంది.

ఇవీ ఉపయోగాలు..

ఆధార్‌ను లాక్ చేయడంలో వ్యక్తిగత సమాచారం, బయోమెట్రిక్ వివరాలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా సురక్షితంగా ఉంటాయి. మీ ఆధార్‌తో ఎవరైనా సిమ్ కార్డులు తీసుకోవడం, కొత్తగా బ్యాంకు ఖాతా తెరవడం కుదరదు. అలాగే ప్రభుత్వ రాయితీలను దుర్వినియోగం చేసేందుకు అవకాశం ఉండదు. అలాగే ఆధార్ జెరాక్స్ ఇతరుల చేతికి చిక్కినా ఎవరూ ఏమీచేయలేరు. వేలిముద్రలు, కంటిచూపు (ఐరిస్)తో లాక్ చేయడంతో అనుమతి లేకుండా ఎవరూ లావాదేవీలు నిర్వహించడానికి వీలుండదు. ఆధార్‌తో అనుసంధానం చేసిన పాన్‌కార్డు, ఓటర్ గుర్తింపుకార్డు, బ్యాంకు ఖాతాలకు రక్షణ లభిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ సమాచారం బహిర్గతం కాదు. అన్ని విధాలా వ్యక్తిగత వివరాలకు రక్షణ లభిస్తుంది.

ప్రియాంక కేసులో నిందితులకు బెయిల్ నిరాకరణ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): మద్యం మత్తులో రాజమహేంద్రవరంలోని ప్రసాదిత్య మాల్ వద్ద గత నెల 3న పీజీ వైద్య విద్యార్థిని ప్రియాంకను కారుతో ఢీకొట్టి ఆమె మృతికి కారణమైన నిందితులు సురవరపు దస్వంత్, దేశాబత్తుల ఆంధ్రూ జోసఫ్ అడ్వర్డ్స్‌కు కోర్టు సోమవారం బెయిల్ నిరాకరించింది. గత నెల 20న రాజమహేంద్రవరం కోర్టులో నిందితులు పిటిషన్ దాఖలు చేయగా 24న విచారణ చేశారు. ఈ మేరకు బెయిల్ తిరస్కరిస్తూ సోమవారం ఆదేశాలిచ్చింది.

ఉత్తమ ఉపాధ్యాయుడి ఎంపిక విధానంపై ఆరోపణలు

రాజానగరం, న్యూస్‌టుడే: రాజానగరం మండలంలో ఉత్తమ ఉపాధ్యాయుడి ఎంపికను గుట్టుచప్పుడు కాకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. సాధారణంగా ఉత్తమ ఉపాధ్యాయుడి ఎంపిక ప్రక్రియకు ముందుగా ఓ ప్రకటన జారీ చేయాలి. ఎంపిక కమిటీలో ఎంఈవో-1 ఛైర్మన్‌గా, ఎంఈవో-2 వైస్‌ఛైర్మన్‌గా, ప్రభుత్వ/మండల/యూపీ పాఠశాల నుంచి ఓ హెచ్‌ఎం, పక్క మండలం నుంచి మరో హెచ్‌ఎం సభ్యులుగా ఉంటారు. కమిటీ సమావేశమై ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన తర్వాత ఒకరి పేరును ఎంపిక చేసి డీఈవోకు పంపించాల్సి ఉంటుంది. ఈ వ్యవహారం మొత్తం ఎంపీడీవో పర్యవేక్షిస్తుంటారు. కానీ రాజానగరంలో ఇలాంటి విధానం లేకుండానే నచ్చిన వ్యక్తి పేరును సిఫార్సు చేశారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై డీఈవో దృష్టి సారించి, తగిన చర్యలు తీసుకోవాలని సంఘాల సభ్యులు కోరుతున్నారు.

రాజమహేంద్రవరం జైలులో సాధిక్

✦ రేపు కస్టడీ పిటిషన్‌పై విచారణ

మసీదుసెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఏఈ నూకరాజు కుటుంబం ఆత్మహత్య, అతని అల్లుడు జగదీశ్వర్‌రెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న సాధిక్‌ఖాన్‌ను కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో వేసిన పిటిషన్‌పై ఈ నెల 2న విచారణ జరగనుంది. సుమారు రెండు వారాల కిందట ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరట్‌లో అతడిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కాకినాడ కోర్టులో ప్రవేశపెట్టగా ఈ నెల 3 వరకూ రిమాండ్ విధించారు. కొన్ని రోజులు కాకినాడ సబ్‌జైలులో ఉన్న సాధిక్ ఖాన్‌ను భద్రతా కారణాల రీత్యా జైలు అధికారులు కోర్టు అనుమతితో మూడు రోజుల కిందట రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌కు తరలించారు. అతడిని కస్టడీకి ఇస్తే పూర్తిస్థాయిలో విచారణ చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

పరీక్షల విధానాన్ని సంస్కరించాలి

ద్రాక్షారామ: పాఠశాలల్లో పరీక్షల విధానాన్ని సమూలంగా సంస్కరించాలని లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు జయప్రకాష్ నారాయణ వ్యాఖ్యానించారు. రామచంద్రపురం మండలం నరసాపురపుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పరీక్షా విధానం మొక్కుబడిగా సాగుతోందని చెప్పారు. పరీక్షలంటే విద్యార్థులు ఎంతవరకు నైపుణ్యం సాధించారో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మరో ముఖ్యఅతిథి మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ విద్య జీవితంలో ఎదగడానికి ఆయుధంలా మారాలని చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యుడినని చెప్పాడు.. పెళ్లంటూ మోసగించాడు

బాధితురాలి ఫిర్యాదుతో వెలుగులోకి ఘరానా మోసగాడి లీలలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: తాను వైద్యుడినని, వివాహం చేసుకుంటానని నమ్మబలికి ఒక యువతిని మోసం చేసిన ఘరానా మోసగాడి బండారం బయటపడింది. బిక్కవోలు పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. తొస్సిపూడి గ్రామానికి చెందిన ఓ యువతి కంప్యూటర్ కోర్సు నేర్చుకునే నిమిత్తం హైదరాబాద్ వెళ్లారు. ఆ సమయంలో స్వల్ప అనారోగ్యంతో చికిత్స కోసం అక్కడి నిఖిల్ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ నంది గామ రవితేజరెడ్డి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. తాను డాక్టర్‌నని, ప్రేమిస్తున్నానని పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. అప్పటికే అతనికి వివాహమై పిల్లలు ఉన్నారనే విషయాన్ని దాచిపెట్టి ఆమెతో మూడేళ్లు సహజీవనం చేశాడు. వివాహ విషయమై పెద్దలతో మాట్లాడాలని ఆమె కోరినా కులాలు వేరు కావడంతో ఇంట్లో అంగీకరించడం లేదని చెప్పాడు. కొన్ని రోజుల తర్వాత తొస్సిపూడి వచ్చి వివాహం చేసుకుంటానని, ఇక్కడే వైద్యునిగా ప్రాక్టీస్ పెడతానని బాధితురాలి తల్లిదండ్రులను నమ్మించాడు. అతని మాటలు నమ్మిన వారు గత ఏప్రిల్ 29న బలభద్రపురం గ్రామంలోని సాయిబాబా ఆలయంలో వివాహం జరిపించారు. వివాహానికి అయిన ఖర్చు సగం తాను భరిస్తానని అప్పట్లో ఆయన చెప్పినా.. పెళ్లికి ముందు తన గదిలోని రూ.20 లక్షలు నగదు, బంగారం తన స్నేహితుడు దొంగిలించాడని అబద్ధం చెప్పి ఖర్చులు ఇవ్వకుండా తప్పించుకున్నాడు. పెళ్లి తర్వాత అత్తవారింట్లోనే కాపురం ఉండేవాడు. అక్కడి నుంచే ఆసుపత్రికి వెళుతూ వివాహ ఖర్చులు త్వరలోనే ఇస్తానని నమ్మించేవాడు.

డబ్బులు ద్విచక్ర వాహనం కవర్‌లో పెట్టానని..

ఆగస్టు 30న రాజమహేంద్రవరంలోని బంధువుల ఇంటికి వెళ్లి వివాహ ఖర్చుల నిమిత్తం రూ.7 లక్షలు తీసుకువస్తానని చెప్పి రవితేజరెడ్డి వెళ్లాడు. అదే రోజు సాయంత్రం బాధితురాలి పెద్దన్నయ్యకు ఫోన్‌చేసి తాను మోటారు సైకిల్‌ను రోడ్డుపక్కన నిలిపి వచ్చేలోగా బైక్ పౌచ్‌లో పెట్టిన నగదును దొంగలు దోచుకున్నారని నమ్మించాడు. దీనిపై అనుమానం వచ్చి ఆయన మండపేట గ్రామీణ సీఐకి ఫిర్యాదుచేయడంతో నిజాలు బయటపడ్డాయి. రవితేజరెడ్డి అసలు వైద్యుడే కాదని తేలింది. ఇంటర్ కూడా పూర్తిచేయలేదని తెలిసింది. అప్పటికే అతనికి వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారని, మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని, నగదు కోసం ఆమెను వేధిస్తున్నాడనే విషయాలు వెలుగులోకి వచ్చాయి. బాధితురాలు బిక్కవోలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా – రామవరం బ్రాంచి (09411)
రామవరం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా-533264. Cell: 9550040563, email: ubin0809411@unionbankofindia.bank.in

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & 9 నిబంధనతో పాటు చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రామవరం బ్రాంచి (09411), కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా ది. 17.09.2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం: 17.09.2026, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీతలు మరియు హామీదారు పేర్లు మరియు చిరునామా: ఋణగ్రహీతలు: 1. శ్రీ పెదపాటి వెంకట రమణ, తండ్రి: సత్యనారాయణ, డి.నెం: 1-92, పల్లపు వీధి, కుతుకులూరు గ్రామం, కుతుకులూరు, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533264. 2. శ్రీమతి పెదపాటి వెంకట లక్ష్మి, భర్త: వెంకట రమణ, డి.నెం: 1-92, పల్లపు వీధి, కుతుకులూరు గ్రామం, కుతుకులూరు, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533264. కో-ఆబ్లిగెంట్: 3. శ్రీ పెదపాటి సత్యనారాయణ, తండ్రి: వెంకట రావు (లేట్), డి.నెం: 7-25, సబ్బెళ్ళ వారి వీధి, కుతుకులూరు గ్రామం, కుతుకులూరు, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533264.
బకాయి మొత్తం: రూ. 7,81,641.15 (అక్షరాలా ఏడు లక్షల ఎనభై ఒక్క వేల ఆరు వందల నలభై ఒకటి మరియు పదిహేను పైసలు మాత్రమే) + కూడిన వడ్డీతో పాటు తదుపరి వడ్డీలు, ఖర్చులు మరియు ఛార్జీలు మరియు దానిపై వడ్డీ.

స్థిరాస్తి వివరములు
షెడ్యూల్: ఏపీ, తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి మండలం, కుతుకులూరు గ్రామం, 5వ వార్డులో గల ఆర్ఎస్ నెం. 428/2లో డోర్ నెం. 5-73కి సమీపంలో ఉన్న ఆస్తి పశ్చిమ వైపు 104 చదరపు గజాలలో నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు నివాస భవనం ఉంది. ఈ స్థలం మరియు భవనంతో పాటు దానికి సంబంధించిన సులభ హక్కులు మరియు అన్ని భౌతిక హక్కులు శ్రీ పెదపాటి వెంకట రమణ, తండ్రి: సత్యనారాయణ గారికి చెందినది. ఈ ఆస్తికి హద్దులు: తూర్పు: తేటల సాయి వీర వెంకట రామా రెడ్డి వారి గోడ - 36.00 అడుగులు, పడమర: పులగం విశ్వనాథ రెడ్డి గారి స్థలం-36.00 అడుగులు, ఉత్తరం: పులగం సంపద రెడ్డి గారి స్థలం - 26.00 అడుగులు, దక్షిణం: రాజవీధి-26.00 అడుగులు. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 354/2015 ప్రకారం హద్దులు: తూర్పు: తేటల సాయి వీర వెంకట రామ రెడ్డి గారి గోడ - 36.00 అడుగులు, పడమర: పులగం విశ్వనాథ రెడ్డి గారి స్థలం - 36.00 అడుగులు, ఉత్తరం: పులగం సంపద రెడ్డి గారి స్థలం - 26.00 అడుగులు, దక్షిణం: రాజవీధి - 26.00 అడుగులు. పైన పేర్కొన్న హద్దుల లోపల 104 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం. తనఖా భారాలు: లేవు.

రిజర్వు ధర (రూ.): రూ. 23,27,895/-, ధరావత్తు ధర (రూ.): రూ. 2,32,790/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ. 23,500/-

విక్రయం గురించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.unionbankofindia.bank.in/auction-property/viewauction-property.aspx. or https://baanknet.com. లో అందించిన లింక్‌ను సందర్శించండి.
తేది: 31.08.2026 అధీకృత అధికారి
ప్రదేశము: రామవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

డీపీఆర్‌వో రవిని సత్కరించిన కార్యాలయం సిబ్బంది

ఉత్తమ సేవలకు గుర్తింపు

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ విధుల్లో ఉత్తమ సేవలు అందించే సిబ్బందికి గుర్తింపు ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి(డీపీఆర్‌వో)గా సేవలు అందించిన పెద్దింటి రవి సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. వైటీసీ ప్రాంగణంలోని డీపీఆర్‌వో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు సిబ్బంది ఆయన్ను సత్కరించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో డివిజనల్ పీఆర్వో లక్ష్మణాచార్యులు, సహాయ సమాచార ఇంజినీర్ శాంతకుమారి, సిబ్బంది బషీర్, మనోహర్, వర్మ, పద్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాపాయం నుంచి బాలికను కాపాడిన వైద్యులు

భద్రాచలం, న్యూస్‌టుడే: ప్రాణాపాయ స్థితిలో ఉన్న గిరిజన బాలికకు భద్రాచలం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు అత్యవసర వైద్య సేవలు అందించి కాపాడారు. పోలవరం జిల్లా చింతూరు మండలం బొడ్డురాయిగూడెం గ్రామానికి చెందిన ఎస్.వెంకటలక్ష్మి(14) తీవ్ర అనారోగ్యంతో గత నెల 26న ఇక్కడి ఆసుపత్రిలో చేరింది. ఇక్కడ చేరకముందు వారం నుంచి జ్వరం వచ్చి స్థానికంగా చికిత్స పొందింది. ఈ క్రమంలో ఒక్కసారిగా ఫిట్స్ వచ్చి తీవ్ర అస్వస్థతకు గురైంది. ఆరు రోజుల కిందట కుటుంబ సభ్యులు ఇక్కడకు తీసుకొచ్చినప్పుడు హిమోగ్లోబిన్ 2 గ్రాములు ఉంది. రక్తం తక్కువగా ఉండటంతో పాటు ఎలక్ట్రోలైట్ లెవల్స్ అసాధారణ స్థితిలో ఉన్నాయి. దీంతో శ్వాస తీసుకోలేక ఇబ్బంది పడింది. మెరుగైన వైద్యం కోసం వేరేచోటికి పంపించేందుకు ప్రయత్నించినప్పటికీ బాలిక కుటుంబ సభ్యుల పరిస్థితి కారణంగా ఇక్కడే ఉంచి అత్యంత క్రిటికల్ కేసుగా గుర్తించి సేవలందించారు. విడతలవారీగా అవసరమైన రక్తం ఎక్కించారు. ఫిట్స్ రాకుండా జాగ్రత్తలు పాటించారు. రక్తంలో షుగర్ స్థాయిలను నియంత్రించి కామెర్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. రెస్పిరేటరీ సపోర్ట్ వంటి చికిత్సలను అందించడంతో బాలిక ఆరోగ్యం కుదుటపడింది. నిపుణులైన ప్రభుత్వ వైద్యులపై ఆ కుటుంబం ఉంచిన నమ్మకంతో ఇది సాధ్యమైందని కోలుకున్న బాలికను సోమవారం డిశ్చార్జి చేశామని సూపరింటెండెంట్ డా.రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ వైద్య సేవలు అందించిన పిల్లల వైద్యుడు డా. క్రాపా విజయ్, నర్సింగ్ సిబ్బంది డా. రాజ్యలక్ష్మిలను అభినందించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా (बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda)
ROSARB, ప్రాంతీయ కార్యాలయం (రాజమండ్రి)
5వ అంతస్తు, 36-7-14, కండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి - 533102, ఆంధ్రప్రదేశ్, ఇండియా. ఫోన్ : 0883-2490506, ఇమెయిల్ : sarrjy@bankofbaroda.com

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన అనుబంధం IV-A (రూల్ 6(2) & 8(6) చూడగలరు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) & 8(6) నిబంధనతో చదువబడే విధంగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింది స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకం ప్రకటన.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతాలు యొక్క మొత్తములు వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును.
ఋణగ్రహీత/లు / తనఖాదారు / హామీదారు/లు / తనఖా చేసిన ఆస్తులు, బకాయిలు / రిజర్వు ధర /ఈ-వేలం తేది & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం మొదలగు వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత/లు / హామీదారు / తనఖాదారు/లు : 1) శ్రీ గుబ్బల శ్రీను (ఋణగ్రహీత) తండ్రి : వీర్రాజు, 8-5-52, గొల్ల డొంకల వీధి, రామచంద్రపురం, తూర్పు గోదావరి-533255. ఆంధ్రప్రదేశ్. ఖాతా నెం. 06070500010229
మొత్తం బకాయి : రూ. 1,32,23,921.48 పై (డి. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
2) శ్రీ గుబ్బల సత్యనారాయణ (ఋణగ్రహీత) తండ్రి : నారాయణమూర్తి, 7-2-29, గుబ్బల వారి పేట, రామచంద్రపురం, తూర్పు గోదావరి-533255. ఆంధ్రప్రదేశ్. ఖాతా నెం. 06070500010230
మొత్తం బకాయి : రూ. 1,32,15,295.35 పై (డి. 21.04.2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర బ్యాంకు ఛార్జీలు ఏమైనా ఉన్నట్లయితే)
3) శ్రీ రుద్రరపు భాస్కర వీర వెంకట సుబ్బారావు (హామీదారు & ఆస్తికి యజమాని) తండ్రి : రుద్రరపు సత్యనారాయణ, 19-1-363/1, లెక్చరర్స్ కాలనీ, పెద్దాపురం, తూర్పు గోదావరి. ఆంధ్రప్రదేశ్-533437.
స్థిరాస్తి వివరములు : తూర్పు గోదావరి జిల్లా, రంగంపేట మండలం, గండేపల్లి- సూరంపాలెం రోడ్డు సమీపంలోని రంగంపేట గ్రామం & పంచాయతీ వద్ద ఆర్.ఎస్.నెం. 82/1లో ఎకరా 3.51 సెంట్లు విస్తీర్ణంతో ఖాళీగా ఉన్న స్థలం (ఇది వ్యవసాయేతర ప్రయోజనంగా మార్చబడింది) హద్దులు : ఉత్తరం : యం. గోపన్న మరియు ఇతరుల భూమి. దక్షిణం: సిహెచ్ వెంకన్న & ఇతరుల భూమి, రోడ్; తూర్పు: వి బద్దులు అలియాస్ పెద్ద రాజు గారి భూమి; పడమర : వి. వీర వెంకట లక్ష్మీపతిరావు గారి భూమి. స్వాధీనం యొక్క స్థితి : భౌతికం

రిజర్వు ధర : రూ. 1,09,25,000/- ధరావత్తు : రూ. 10,92,500/- బిడ్ ఇంక్రిమెంట్ ధర : రూ. 25,000/-

వేలం తేది & సమయం : 23-09-2026, సమయం: మధ్యాహ్నం గం. 14.00 ల నుండి సాయంత్రం గం. 18.00 ల వరకు
వేలం ముగిసే వరకు ప్రతీ 10 నిముషాలకు ఒక్కసారి అన్‌లిమిటెడ్ ఆటో ఎక్స్‌టెన్షన్ ఉండును.
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : 08-09-2026, ఉదయం గం. 11.00ల నుండి మధ్యాహ్నం గం. 15.00 ల వరకు

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ : https: //bankofbaroda.bank.in/e-auction మరియు https://baanknet.com లింక్‌ను చూడగలరు.
ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క మొబైల్ నెం. 75699 61199 నందు సంప్రదించగలరు.
తేది : 31-08-2026, ప్రదేశం : రాజమండ్రి సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

యువతిని మోసం చేసిన కేసులో..
మాజీ కానిస్టేబుల్‌కు జైలు, జరిమానా

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: యువతిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన కేసులో మాజీ పోలీస్ కానిస్టేబుల్‌కు కోర్టు 12 ఏళ్ల 3 నెలల జైలు శిక్ష, రూ.7వేలు జరిమానా విధించింది. కేసు వివరాలను ఎస్పీ రాహుల్ మీనా సోమవారం వివరించారు. రాజానగరం పరిధిలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ చదువుతున్న యువతికి 2022లో మలికిపురం మండలం లక్కవరం గ్రామానికి చెందిన కానిస్టేబుల్ ఉండ్రు అభిషేక్ (29) ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం అయ్యాడు. తనకు అర్థమెటిక్ సబ్జెక్ట్ తెలుసునని స్టడీ మెటీరియల్ ఇస్తానని పరిచయం చేసుకున్నాడు. తనను పెళ్లిచేసుకోకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి బలవంతంగా తాళి కట్టాడు. శారీరకంగా దగ్గరైన తర్వాత మొహం చాటేశాడు. దీనిపై ఆ యువతి 2023, ఏప్రిల్ 17న అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి సీఐ దుర్గాశేఖర్‌రెడ్డి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. అనంతరం సీఐ టి.క్రాంతికుమార్ కోర్టులో ఛార్జ్‌షీట్ వేశారు. నిందితుడిని 2024లో ఉద్యోగం నుంచి తొలగించారు. రాజమహేంద్రవరం కోర్టులో పీపీలు కె.రాధాకృష్ణ రాజు, తుమ్మల వాసులు వాదనలు వినిపించారు. నేరం రుజువు కావడంతో 8వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి బి.నిర్మల తీర్పు చెప్పారు. పట్టణ సీఐ వీరబాబు, డీఎస్పీ టీఆర్‌ఎస్‌కే ప్రసాద్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ డి.మురళి, కోర్టు కానిస్టేబుల్ సురేష్‌ను అభినందించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	16,000
పాతకాయ: గండేరా	23,500
గటగట	21,000
కొత్తకాయ: గండేరా	23,000
గటగట	20,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	19,000-21,000
కొత్త (పచ్చి) కాయ	20,000-21,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో	
ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	257-00

మహిళపై హత్యాయత్నం కేసు.. వీఆర్‌కు నలుగురు పోలీసులు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): కోరుకొండ మండలంలోని గాడాలలో బొమ్మూరుకు చెందిన ధనలక్ష్మిపై హత్యాయత్నం చేసిన ఇద్దరు అన్నదమ్ముల కేసులో నలుగురు పోలీసులను సోమవారం వీఆర్‌కు పంపుతూ ఎస్పీ డి.నరసింహకిషోర్ ఆదేశాలిచ్చారు. గత నెల 26న ఘటన వెలుగులోకి వచ్చినా 30వ తేదీ వరకు కేసు నమోదుకు జాప్యం జరగడంపై కోరుకొండ ఎస్సై రమేష్, ఆసుపత్రి ఎంఎల్‌సీ కోరుకొండ పోలీసుస్టేషన్‌కు చేరవేయడంలో అలసత్వం వహించిన జీజీహెచ్ అవుట్‌పోస్టు ఏఎస్సై శ్రీదేవి(రెండో పట్టణ), హెడ్ కానిస్టేబుళ్లు లక్ష్మణ్(సీతానగరం), నాగమల్లేశ్వరరావు (మండపేట పట్టణ)లను వీఆర్‌కు పంపినట్లు తెలిసింది. వీరిపై ఉత్తర మండల డీఎస్పీ జీవన ఆధ్వర్యంలో విచారణ జరుగుతుందని.. నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని ఎస్పీ తెలిపారు.

ప్రపంచ కొబ్బరి దినోత్సవం రేపు

అంబాజీపేట: ప్రపంచ కొబ్బరి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 2న అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రంలో వేడుకలు నిర్వహించనున్నట్లు ముఖ్య శాస్త్రవేత్త, ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి పి.అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 4.15 గంటల వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, కోస్టల్ జోన్-1 డి.వెంకటస్వామి, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఎస్.సూర్యకుమారితో పాటు పలువురు శాస్త్రవేత్తలు పాల్గొని కొబ్బరిపంట ఉత్పత్తి పెంపు, సాంకేతికతతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, తోటల సాగు, తెగుళ్లు, పురుగుల నివారణ తదితర అంశాలపై చర్చిస్తారని ఆయన వెల్లడించారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 8142292071.

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై మార్టిగేజ్ లోన్స్, Govt. ఎంప్లాయీస్, రిటైర్డ్ పెన్షనర్సుకు పర్సనల్ లోన్స్, స్థిరాస్తి ఏ బ్యాంక్‌లో ఉన్నా జిరాక్స్ పేపర్సుపై 2nd మార్టిగేజ్ లోన్. నోసిబిల్, అయోధ్య సొసైటి, Cell: 9666547338.

HEALTH & CARE
మద్యపానం మానేయడంఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు రాజమండ్రి శ్రీ సాయిలక్ష్మీ లాడ్జి, SVG మార్కెట్ రోడ్, ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా, ప్రతినెల 3,17 తేదీల్లో మందులు.

REAL ESTATE
GENERAL
విశాఖపట్నం, మధురవాడ, సింహాచలం, ఆనందపురం, భోగాపురం ఏరియాల్లో ప్లాట్స్ కొనాలన్నా అమ్మాలన్నా సంప్రదించండి Cont: ✆ 8790921259.

PLOT FOR SALE
RAJAMAHENDRAVARAM CITY
రాజమండ్రి సిటీ 10వ వార్డులో తక్షణమే ఇంటి నిర్మాణానికి రుడా(RUDA) అప్రూవ్డ్ స్థలాలు అమ్మకమునకు కలవు. Contact Cell: 99122 15786.

TO LET
రాజమండ్రి-జాంపేట: ఎలక్ట్రికల్ ఆఫీసు వెనుక వీధిలో సుమారు 11'6"x11'2" గల రెండుషాపులు కలిపిగాని, విడిగా గాని అద్దెకు. సంప్ర. ✆ 63011 36401.

JOBS
Managers/Asst. Managers in Insurance Company is Above 40 yrs Salary 30K+ Others Contact Cell: 90108 09384.

Wanted Female HR Person for Hospital at Rajahmundry. Immediately Contact Cell: 76749 99909.

DEW FOAMS PRIVATE LIMITEDలో చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: MBA 1-2 సం॥లు అనుభవం గల వారికి ప్రాధాన్యత. రెజ్యూమ్ పంపవలసిన ఈ-మెయిల్: hodewfoamsegmail.com. Cont: ✆ 81795 19955.

శ్రీలక్ష్మీ వెంకటేశ్వరా వెహికల్ ఫైనాన్షియర్స్, తాడితోట నందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ (35 సం॥), కలెక్షన్ బాయ్స్ (25 సం॥) కావలెను. సం: 96662 19999.

కాకినాడ LVM రెడ్ క్రాస్ ఐ బ్యాంకు నందు టెక్నీషియన్‌గా పనిచేయుటకు అనుభవం గల ఇంటర్ సైన్స్ పాసైన వారు కావలెను. Contact: 91826 60025, 0884-2371409.

RJY, KKD, అన్నవరంల్లో సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ॥ 12 to 15 వేలు. రూం+భో॥. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, రాజమండ్రి 9392269369, 9492144369.

నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ టెక్నికల్ ఆపరేషన్స్‌లో అనుభవంగల M/F 8 మంది కావలెను. 2 సం॥ అనుభవం ఉండాలి. రాజమండ్రిలో నూతనంగా ప్రారంభించిన NBFC నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ హెడ్ ఆఫీస్ రాజమండ్రి నందు మాత్రమే పనిచేయుటకు కావలెను. అయోధ్య బిజినెస్ ఫైనాన్స్ Pvt. Ltd., ✆ 9100233999, 9866248160.

రాజమండ్రిలో హాస్పిటల్ నందు పనిచేయుటకు GNM/B.Sc. నర్సులు అర్జెంటుగా కావలెను. Contact Cell: 76749 99909/06.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీసు నందు పనిచేయుటకు అకౌంటెంట్, సివిల్ ఇంజినీర్, సైట్ సూపర్‌వైజర్, రిసెప్షనిస్ట్ and PRO కావలెను. Contact Cell: 80991 91919.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-55 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజమహేంద్రవరం

మంగారాణికి సన్మానం

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: ఫిన్‌ల్యాండ్ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన లాలాచెరువు నగరపాలక సంస్థ ఉపాధ్యాయిని మంగారాణిని పాఠశాల ఉపాధ్యాయుల బృందం సోమవారం ఘనంగా సత్కరించారు. ఎంఈవో ఎంవీఎం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మంగారాణి తుర్కు యూనివర్సిటీలో నేర్చుకున్న అంశాలు విద్యార్థులకు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో వినతుల స్వీకరణ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేలా పోలీసు అధికారులు పని చేయాలని ఎస్పీ డి.నరసింహకిషోర్ ఆదేశించారు. రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 42 మంది నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో చర్చించి వెంటనే న్యాయం చేయాలని సూచించారు.

ఆలకించండి.. పరిష్కరించండి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో పలు సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు ఇచ్చారు. ప్రభుత్వం, అధికారులు సానుకూలంగా స్పందించి పరిష్కారం చూపాలని వేడుకున్నారు. ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు కలెక్టరేట్‌కు తరలివచ్చి ప్రజాసమస్యలపై అర్జీలు అందించారు. తమ గోడు అధికారులకు విన్నవించారు.

కమీషన్ పెంచండి

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా ఫెయిర్‌ప్రైస్ షాప్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కేజీ బియ్యానికి ఇస్తున్న రూపాయి కమీషన్‌ను రూ.3 పెంచాలని, ప్రతినెలా వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకే తీసుకెళ్లి రేషన్ సరకులు సరఫరా చేస్తున్న నేపథ్యంలో డోర్ డెలివరీకి అయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. ప్రస్తుతం అమలు చేస్తున్న క్యూఆర్ కోడ్ విధానాన్ని పునఃపరిశీలన చేసి పనిభారం తగ్గించాలన్నారు. సంఘ నాయకులు శివప్రసాద్, వెంకటేశ్వరరావు, బుంగరాజు, పృథ్వీరాజ్, వీర్రాజు, రమేష్‌బాబు, బాలరాజు, ఆయా మండలాల డీలర్లు పాల్గొన్నారు.

రుణాల మంజూరుకు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరుతూ మాలమహానాడు యువజన విభాగం అధ్యక్షుడు ఆరే రాము ఆధ్వర్యంలో పలువురు కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందజేశారు. కార్పొరేషన్ రుణాలు మంజూరు కాకపోవడంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సకాలంలో ఆయా కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

అవగాహన లోపం... సంక్షేమానికి దూరం

వీఎల్‌పురం, న్యూస్‌టుడే : భవన నిర్మాణ రంగ కార్మికులకు కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను పునరుద్ధరించినప్పటికీ చాలా మంది లబ్ధి పొందలేకపోతున్నారు. అవగాహన లోపం కారణంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అందించే పథకాలకు దూరమవుతున్నారు. బీవోసీ (బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్) గుర్తింపు కార్డులను పునరుద్ధరించుకోనివారు కొందరైతే... అసలు ఇప్పటివరకు బీవోసీ కార్డు పొందని కార్మికులు వేల సంఖ్యలోనే ఉన్నారు.

గుర్తింపు కార్డులులేని భవన నిర్మాణ కార్మికులు

నిర్మాణ పనుల్లో నిమగ్నమైన కార్మికులు

ఇదీ పరిస్థితి

✦ రాజమహేంద్రవరం పరిధిలో సుమారు 25 వేల మందికిపైగా భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. వీరిలో 12 వేల మంది మంది గతంలో కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా గుర్తింపు కార్డులు పొందారు. ✦ వీరికి 2014-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అనేక పథకాలు అందేవి. గత వైకాపా ప్రభుత్వం వీటిని అటకెక్కించింది. అయిదేళ్లు నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది. దీంతో చాలామంది భవన నిర్మాణ కార్మికులు బీవోసీ కార్డులను పునరుద్ధరించుకోవడం మానేశారు. ✦ గత సర్కారు అటకెక్కించిన పథకాలను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. ఈ విషయం చాలా మంది కార్మికులకు తెలియకపోవడంతో కార్డుల పునరుద్ధరణకు ముందుకు రావడం లేదు. మరి కొంతమంది కార్మికులు అవగాహన లోపం కారణంగా ఇప్పటికే గుర్తింపు కార్డులు పొందకుండానే ఉన్నారు.

బీవోసీ కార్డే ప్రామాణికం

భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా అందించే పథకాలకు బీవోసీ కార్డే ప్రామాణికం. వివరాలు కార్మిక శాఖ వద్ద నమోదు చేసుకుని బీవోసీ గుర్తింపు కార్డు పొందిన కార్మికులకే సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు గుర్తింపు కార్డు లేనివారు కార్మిక శాఖ కార్యాలయంలో రూ.110 చెల్లించి నమోదు చేయించుకోవాలి. గతంలో బీవోసీ కార్డు పొందిన వారు వాటిని పునరుద్ధరించుకోవాలి. గుర్తింపు కార్డులు ఉండి అర్హులైనవారు సంక్షేమ బోర్డు ద్వారా అందే పథకాల లబ్ధి కోసం ఏపీ సేవల పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. ప్రతి భవన నిర్మాణ కార్మికుడు గుర్తింపు కార్డు పొంది ప్రభుత్వ పథకాలను పొందాలని కార్మిక శాఖ అధికారులు కోరుతున్నారు.

ఇవీ ప్రయోజనాలు

✦ బీవోసీ కార్డు ఉన్న నిర్మాణ రంగ కార్మికులకు వారి పిల్లల వివాహానికి ప్రభుత్వం సాయం అందిస్తుంది. ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున గరిష్ఠంగా ఇద్దరికి భవన నిర్మాణ రంగ సంక్షేమ బోర్డు ఆర్థిక సాయం అందిస్తుంది. దీనికోసం వివాహ ధ్రువపత్రం, కార్మికుడి బీవోసీ గుర్తింపు కార్డు ఉండాలి. ✦ అవివాహితురాలైన కార్మికురాలికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. తొలి రెండు కాన్పులకు రూ.20 వేల చొప్పున ప్రభుత్వం సాయం అందిస్తుంది. ఆసుపత్రిలో ప్రసవించినట్లు ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాల్సి ఉంటుంది.

✦ కార్మికులు సహజ మరణం పొందితే అతడి కుటుంబ సభ్యులకు రూ.80 వేల ఆర్థిక సాయం అందిస్తుంది. దీనిలో మట్టి ఖర్చుల కింద రూ.20 వేలు ఇస్తారు. ✦ కార్మికుడు ఇతర ప్రాంతాల్లో మరణిస్తే మృతదేహం తీసుకురావడానికి కిలోమీటరుకు రూ.20 చొప్పున చెల్లిస్తుందని కార్మిక శాఖ అధికారులు చెబుతున్నారు.

పీజీఆర్ఎస్‌కు 17 అర్జీలు

టి.నగర్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కారంలో భాగంగా సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జీజీఆర్ఎస్ నిర్వహించారు. కమిషనర్ రాహుల్ మీనా బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక వసతులపై 17 మంది అర్జీలు అందజేశారు. అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, ఎస్ఈ రీటా, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, మేనేజరు అబ్దుల్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు. ● నగరపాలక సంస్థ కార్యాలయంలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల వారసులు ముగ్గురుకు కారుణ్య నియామకాల పత్రాలు అందజేశారు. కమిషనర్ రాహుల్ మీనా చేతుల మీదుగా పత్రాలు అందుకొన్నారు.

విగ్రహాల భద్రతకు ప్రాధాన్యం

సమీక్షలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, కమిషనర్ రాహుల్ మీనా

టి.నగర్, న్యూస్‌టుడే: రివర్ ఫ్రంట్ నిర్మాణంలో భాగంగా మహనీయుల విగ్రహాల విషయంలో ఎలాంటి అపోహలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. విగ్రహాల నిర్వాహకులు, సంబంధిత ప్రతినిధులతో మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌జీల ఆర్థికాభివృద్ధికి కృషి

సెర్ప్ సీఈవో కరుణకు జ్ఞాపిక అందిస్తున్న సమాఖ్య సభ్యులు

వి.ఎల్.పురం: స్వయం సహాయక మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి(సీఈవో) వాకాటి కరుణ అన్నారు. సోమవారం రాజమహేంద్రవరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ప్రైవేటు సమావేశమందిరంలో డీఆర్‌డీఏ-సెర్ప్, మెప్మా ఆధ్వర్యంలో అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు. మహిళా సంఘాలకు అందుతున్న బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాల ప్రగతి, మహిళా పారిశ్రామికవేత్తల యూనిట్ల గ్రౌండింగ్ తదితర అంశాలపై చర్చించారు. మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక లావాదేవీలను సులభంగా పర్యవేక్షించేందుకు 'మన డబ్బులు మన లెక్కలు' యాప్‌ను ప్రతి ఎస్‌హెచ్‌జీ సభ్యురాలి మొబైల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించాలన్నారు. అనంతరం ఎస్‌హెచ్‌జీల జిల్లాసమాఖ్య సభ్యులు సీఈవోకు జ్ఞాపిక అందజేశారు. సెర్ప్ డైరెక్టర్ సుధాకర రావు, డీఆర్‌డీఏ పీడీ బి.నగేష్, ఏపీడీ సత్యంనాయుడు, మెప్మా పీడీ పి.కనకరాజు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, సీవోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఒప్పంద ఉద్యోగుల నిరసన

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: విద్య, వైద్య విభాగాల్లో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను నిరసన కొనసాగుతోంది. రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎదుట జీజీహెచ్‌లోని అన్ని విభాగాల్లో పనిచేసే ఒప్పంద ఉద్యోగులు ఆన్‌లైన్ సర్వీసులు నిలిపివేసి మానవహారంగా ఏర్పడి తమ నిరసన తెలిపారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించి, తమకు భరోసా కల్పించాలని కోరారు.

జీజీహెచ్ ఎదుట ఆందోళన చేస్తున్న ఒప్పంద ఉద్యోగులు

సకాలంలో ప్రయోజనం అందేలా చూడాలి

విశ్రాంత హోంగార్డుకు చెక్కు అందజేస్తున్న ఎస్పీ నరసింహకిషోర్

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: పోలీసు సిబ్బంది కుటుంబాలకు సకాలంలో ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ డి.నరసింహకిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబాలు, విశ్రాంత పోలీసుల సంక్షేమంపై సమీక్ష నిర్వహించారు. అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబాలు, విశ్రాంత అధికారులకు ప్రభుత్వం ద్వారా ఇప్పటివరకు అందిన ఆర్థిక ప్రయోజనాలు, ఇతర లబ్ధి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన అయిదుగురు హోంగార్డులకు నగదు చెక్కులు అందజేశారు. ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, డీఎస్పీలు జీవన, శివప్రియ, రామకృష్ణ, ఇన్‌స్పెక్టర్లు పవన్‌కుమార్‌రెడ్డి, పి.సంజీవ్‌కుమార్, ఏవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలతోనే గుర్తింపు..

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): విధుల్లో చేసిన సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు వస్తుందని ఎస్పీ డి.నరసింహకిషోర్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఉద్యోగ విమరణ చేసిన ఎస్సైలు బీరం సాయిరాం, కె.వెంకటేశ్వరరావు, ఎం.సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుళ్లు ఎన్.రాంబాబు, ఎం.శ్రీనివాసరాజులను సోమవారం సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

మహిళలపై దాడులు అరికట్టాలని ఆందోళన

వి.ఎల్.పురం: మహిళలపై పెరుగుతున్న లైంగిక దాడులు, వేధింపులు, హత్యలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని, మహిళలకు పూర్తి భద్రత కల్పించాలని మహిళా సంఘాల ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం గోకవరం బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తక్షణం అమలు చేయాలని, వైద్యవిద్యార్థిని ప్రియాంక మృతి కేసులో సమగ్ర విచారణ జరపాలని, మద్యం నిషేధించాలని, గంజాయి, మాదకద్రవ్యాలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి జరినా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు భాగ్యలక్ష్మి, పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి శ్రీదేవి, ఎస్ఎఫ్ఐ బాలికల విభాగం కన్వీనర్ జ్యోతి ఇతర మహిళా నాయకులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న మహిళా సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు

నేత్ర దానంతో మరికొందరి జీవితాల్లో వెలుగులు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: నేత్రదానంతో మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని రాజమహేంద్రవరం జీజీహెచ్ నేత్ర వైద్య విభాగం హెచ్‌వోడీ భరత్‌కుమార్ జైన్ పేర్కొన్నారు. జీజీహెచ్ నేత్ర వైద్య విభాగం, జిల్లా అంధత్వ నివారణ అధికారిణి డాక్టర్ తనూజ పణికుమారి ఆధ్వర్యంలో సోమవారం జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభించారు. నేత్రదాన ప్రాముఖ్యాన్ని వివరిస్తూ వైద్యులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యులు సుబ్బారావు, వాణి, వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్లకార్డులతో ర్యాలీ చేస్తున్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది

అక్షర యోధుడు ఆరుద్ర

ఎస్‌కేవీటీ కళాశాలలో ఆరుద్ర చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సంజీవరావు తదితరులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆరుద్ర అక్షరాలు నేటికీ మనతో మాట్లాడుతూనే ఉంటాయని ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖాధిపతి పి.వి.బి.సంజీవరావు అన్నారు. ఎస్‌కేవీటీ కళాశాలలో సోమవారం ఆరుద్ర శతజయంతి వేడుక నిర్వహించారు. సంజీవరావు మాట్లాడుతూ ఆరుద్ర రచనల్లో సామాజిక చైతన్యం, చరిత్ర పట్ల అవగాహన, మానవీయ విలువలు, భాషపై అపారమైన ప్రేమ కనిపిస్తాయన్నారు. ఆరుద్ర రచయిత మాత్రమే కాదని, అక్షర యోధుడన్నారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డి.వి.రమణమూర్తి, బి.వి.నాగేశ్వరరావు, కె.వెంకట్రావు, జి.శరత్‌బాబు, పల్లి సుధ తదితరులు ఆరుద్ర చిత్రపటం వద్ద నివాళి అర్పించారు.

రాజమహేంద్రవరం సాంస్కృతికం: సమగ్రాంధ్ర సాహిత్య నిర్మాత ఆరుద్ర రాజమహేంద్రిపై రచించిన 'వేదంలా ఘోషించే గోదావరి' పాటను రానున్న గోదావరి పుష్కరాల్లో అధికారిక గీతంగా ప్రకటించాలని మధునాపంతుల ట్రస్ట్ ప్రతినిధి మధునామూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సీపీ బ్రౌన్ మందిరంలో సోమవారం ఉదయం జరిగిన ఆరుద్ర జయంతి సభలో మాట్లాడారు. రాజమహేంద్రి నగర చారిత్రక సాంస్కృతిక వైభవానికి దర్పణంగా ఆరుద్ర ఈ గీతాన్ని రాశారన్నారు. చరిత్రలో ఏ కవికి జరగని విధంగా ఆరుద్ర సాహితీ సభలను 15 రోజులు నిర్వహించిన ఘన చరిత్రకు రాజమహేంద్రి కేంద్రంగా నిలిచిందన్నారు. వేదంలా ఘోషించే పాటలో ప్రతి వాక్యం చరిత్రలో శాశ్వతంగా లిఖించదగినదన్నారు. గోదావరి తీరంతో ఆరుద్రకు ఎంతో సాహిత్య బంధం ఉందన్నారు. సన్నిధానం శాస్త్రి మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో ఆరుద్ర విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. ఆరుద్ర చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. మాదేటి రవిప్రకాష్, నితీష్, వడ్డి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు

వి.ఎల్.పురం: అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వర్తించేవారికి గుర్తింపు ఉంటుందని పలువురు అధికారులు అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన అధికారులకు ఆయా శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం శాలువాలు కప్పి, పూలమాలలు, జ్ఞాపికలు అందించి ఘనంగా సత్కారించారు. ✦ ఆర్టీసీ డీపీటీవోగా బాధ్యతలు నిర్వర్తించిన వై.సత్యనారాయణమూర్తి సోమవారం ఉద్యోగవిరమణ చేయగా స్థానిక ఆర్టీసీ కార్యాలయ ప్రాంగణంలో సత్కార, వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. వై.ఎస్.మూర్తి, అన్నపూర్ణ దంపతులను సన్మానించారు. ✦ జిల్లా పౌరసంబంధాల అధికారి(డీపీఆర్వో)గా బాధ్యతలు నిర్వహించి సోమవారం ఉద్యోగవిరమణ చేసిన పెద్దింటి రవిని స్థానిక వైటీసీ ప్రాంగణంలోని డీపీఆర్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో సన్మానించారు.

రాజమహేంద్రవరం వైద్యం: విధుల్లో ఉన్నది తక్కువ సమయమే అయినా రోగులకు మెరుగైన సేవలందేలా డాక్టర్ సుబ్రహ్మణ్యం కృషి చేశారని వక్తలు కొనియాడారు. రాజమహేంద్రవరం జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన డాక్టర్ కేపీవీ సుబ్రహ్మణ్యంకు ఉద్యోగులు సోమవారం వీడ్కోలు సభ నిర్వహించారు. ఏపీఎన్జీవో నాయకులు, డీఎంహెచ్‌వో డాక్టర్ కోమల దంపతులు, ఆసుపత్రి ఉద్యోగులు, వైద్యులు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ రాజు తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో సుదీర్ఘకాలం పనిచేసి సోమవారం పదవీవిరమణ పొందిన సిబ్బందిని అధ్యాపకులు, సిబ్బంది ఘన వీడ్కోలు పలికారు. కళాశాల గ్రంథాలయ సహాయకులు డాక్టర్ కె.సత్యనారాయణ, భౌతికశాస్త్ర ప్రయోగశాల సహాయకులు పి.వెంకటరమణలను సత్కరించారు. స్టాఫ్ క్లబ్ సభ్యులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

బొమ్మూరు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల నగదు పంపిణీ చేస్తామని ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్ సోమవారం తెలిపారు. మొత్తం 19,529 మంది లబ్ధిదారులకు రూ.8.70 కోట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

విజేతలకు అభినందన

విద్యార్థినులను అభినందించిన ప్రిన్సిపల్ తదితరులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: అమరావతిలో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులను కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డి.రుద్ర సోమవారం అభినందించారు. కె.కుసుమ గంగా కుమారి (బీఎస్సీ), పోసుపో హర్షిణి (ఇంటర్) ద్వితీయ స్థానంలో నిలిచి పతకాలు సాధించడం కళాశాలకు గర్వకారణమని ప్రశంసించారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీహరే రామకృష్ణ, క్రీడావిభాగం ఇన్‌ఛార్జి ఉషారాణి, వై.సుధారాణి, ఎ.నాగు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యమం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, హక్కులు, ఆత్మగౌరవం, ఆర్థిక ప్రయోజనాల సాధనకు 'ఏపీజేఏసీ అమరావతి' ఆధ్వర్యంలో దశలవారీ ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నట్లు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌కు ఉద్యమ కార్యాచరణకు సంబంధించిన మెమోరాండాన్ని అందజేశారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఏపీజేఏసీ అమరావతి రూపొందించిన ఉద్యమ కార్యాచరణను జిల్లాలో కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. మంగళవారం 'సీఎం సార్.. మాడబ్బులు మాకివ్వండి' అనే నినాదంతో చరవాణుల్లో డీపీలు పెట్టి నిరసన తెలుపుతామన్నారు. 11న జిల్లా కేంద్రంలో కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి తదుపరి ఉద్యమ కార్యాచరణపై చర్చిస్తామని పేర్కొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

తెలుగు గుండెల్లో 'బాపు బొమ్మలు'

రాజమహేంద్రవరం సాంస్కృతికం: తెలుగు కళ, సాహిత్య, సినీ రంగాల్లో చెరగని ముద్ర వేసిన మహనీయుడు బాపు ప్రజల గుండెల్లో నిత్య స్మరణీయుడని సీపీ బ్రౌన్ మందిరం నిర్వాహకుడు సన్నిధానం శాస్త్రి అన్నారు. సోమవారం గోదావరిగట్టున ఉన్న బాపురమణల విగ్రహం వద్ద బాపు 12వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రి మాట్లాడుతూ చిత్రకారునిగా, కార్టూనిస్ట్‌గా, దర్శక, రచయితగా బహుముఖ ప్రజ్ఞతో రాణించిన బాపు తెలుగు చిత్రసీమలో చిరకాలం నిలిచి ఉంటారన్నారు. సున్నితమైన గీతలతో చక్కటి హావభావాలతో యువతుల బొమ్మలు గీసి చిత్రకారునిగా ప్రసిద్ధి చెందారన్నారు. మాదేటి రవిప్రకాష్, కాళహస్తి గురుదేవ్ పాల్గొన్నారు.

బాపురమణల విగ్రహం వద్ద నివాళి అర్పించిన శాస్త్రి తదితరులు

నాళం కామేశ్వరరావు శతజయంతి వేడుక

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఫొటోగ్రఫీలో పేరొందిన నాళం కామేశ్వరరావు శతజయంతి వేడుక లాలాచెరువు రోడ్డులోని వైశ్యా హాస్టల్‌లో సోమవారం నిర్వహించారు. జమీందార్ కుటుంబంలో జన్మించిన ఆయన చెన్నైలోని ప్రెసిడెన్సీ కళాశాలలో సైన్స్‌లో పట్టభద్రులయ్యారని హాస్టల్ నిర్వాహకులు తెలిపారు. ఆయనకు శాస్త్రీయ సంగీతం, ఫొటోగ్రఫీ పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేదన్నారు. రాజమహేంద్రవరంలో ఫొటోగ్రఫీ పాఠశాల నడిపి చాలా మందికి శిక్షణ ఇచ్చారన్నారు. మధురబాబు, ఉదయ కిరణ్, అనిల్ కుమార్, డాక్టర్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

పాత బిల్లు చూపి.. సామగ్రి చోరీ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: పాత బిల్లులు చూపి రూ.20 వేల విలువైన సామగ్రి చోరీ చేసిన ఘటన మూడో పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలోని క్వారీమార్కెట్ సమీపంలో డీమార్ట్‌లో పాత బిల్లు చూపి కొత్తగా సామగ్రిని తీసుకెళ్లిపోయారు. స్టాకు పరిశీలనలో విషయం తెలియడంతో డీమార్ట్ ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులు తునికి చెందిన దంపతులని తెలిసింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): గుర్తు తెలియని మహిళ మృతదేహం మూడోపట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం లభ్యమైంది. పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలోని బ్రదరన్ చర్చి ఆవరణలో సుమారు 45 ఏళ్ల మహిళ ఉరేసుకున్న స్థితిలో మృతిచెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకి తరలించారు. వివరాలు తెలిసిన వారు మూడోపట్టణ పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

మహిళ అదృశ్యం

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): తమ కుమార్తె మంజేటి శ్యామల గత నెల 31వ తేదీ నుంచి కనిపించడం లేదని వెంకటేశ్వరనగర్‌కు చెందిన ఆమె తల్లి ప్రకాశంనగర్ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మురుగు కాలువలో మంచినీటి పైపులు

నగరంలోని పలు ప్రాంతాల్లో మంచినీటి పైపులైన్లు మురుగు కాలువలో ఉంటున్నాయి. దెబ్బతిన్న పైపుల్లోకి మురుగునీరు వెళ్లి, మంచి నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉన్నా...సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం జ్వరాలతో వైద్యాలయాలు కిటకిటలాడుతున్నాయి. మురుగు కాలువల వద్ద ఉన్న వీటిని మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ఆదమరిస్తే అంతే..!

నగరంలోని ఆవ రోడ్డు పెట్రోల్ బంక్ ప్రాంతంలో రహదారి మలుపు వద్ద పెద్ద గొయ్యి ఉంది. సుమారు నాలుగు నెలల నుంచి ఈ సమస్య ఉన్నా..పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఈ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. సంబంధిత అధికారులు స్పందించి గొయ్యిని పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

నిరీక్షణ.. తప్పని యాతన..!

నిర్ణీత సమయానికి రాని రైళ్లు.. ప్రయాణం ముందుకు సాగక.. గంటల కొద్దీ నిరీక్షణతో రాజమహేంద్రవరం నగర ప్రధాన రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొవ్వూరు రైల్వేస్టేషన్ వద్ద సోమవారం ఉదయం గూడ్స్ రైలు పట్టాలు తప్పిన ఘటన నేపథ్యంలో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని రైళ్లు ఆలస్యంగా నడిచాయి. రైల్వే స్టేషన్‌లోనే ప్రయాణికులు గంటల కొద్దీ నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. –న్యూస్‌టుడే, వీఎల్‌పురం

NOTICE

M/s. Sri Venkata Sai Durga Construction Represented by its Managing Partner Sri Chitturi Venkanna, S/o late Chitturi Krishna, D.No. 18-18-07, Krishna Nagar, Rajamahendravaram applied for transfer of registered Plot Nos. LPI/A-342 & LPI/B-343 part in Layout No. 184/87, Sri Venkateswara Nagar, Prakasam Nagar Block-2 of the society from the name of Smt. Arumilli Vijaya Lakshmi to the name of M/s. Sri Venkata Sai Durga Construction Represented by its Managing Partner Sri Chitturi Venkanna in the records of the Society. Stating that M/s. Sri Venkata Sai Durga Construction Represented by its Managing Partner Sri Chitturi Venkanna was purchased the said plot from Smt. Arumilli Vijaya Lakhsmi, vide registered sale deed No.7971/2025, Dt: 18-08-2025.

Therefore objections if any from public for above transfer may be submitted to the under signed in writing within 10 days from the date of this publication, failing which transfer of the above plot will be effected in the name of M/s. Sri Venkata Sai Durga Construction Represented by its Managing Partner Sri Chitturi Venkanna.

S.Rama Krishna, Secretary.
The Prakasam Nagar Co-Operative Building Society Ltd., No.B-802
D.No. 81-21/1/3, Godavari Towers, Sri Rajamahendravaram, Venkateswara Nagar,
Date: 01-09-2026. Rajamahendravaram

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

పుష్కరాల్లో 'ఆరుద్ర పాట'

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సాహిత్య నిర్మాత ఆరుద్ర రాజమహేంద్రిపై రచించిన 'వేదంలా ఘోషించే గోదావరి' పాటను రానున్న గోదావరి పుష్కరాల్లో అధికారిక గీతంగా ప్రతిబింబించాలని మదునూరుమూర్తి ట్రస్ట్ ప్రతినిధి మదునూరుమూర్తి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సీపీ బ్రౌన్ మందిరంలో సోమవారం ఉదయం జరిగిన ఆరుద్ర జయంతి సభలో ఆయన మాట్లాడారు. రాజమహేంద్రి నగర చారిత్రక సాంస్కృతిక వైభవానికి దర్పణంగా ఆరుద్ర ఈ గీతాన్ని రాశారన్నారు. చరిత్రలో ఏ కవి జరగని విధంగా ఆరుద్ర సాహితీ సభలను 15 రోజులు నిర్వహించిన ఘన చరిత్రకు రాజమహేంద్రి కేంద్రంగా నిలిచిందన్నారు. సన్నిధానం శాస్త్రి మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో ఆరుద్ర విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. మాదేటి రవిప్రకాష్, నిరీష్, ఎల్ అనిరాష్ పాల్గొన్నారు.

కమీషన్ పెంపునకు విన్నపం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారంపై కోరుతూ జిల్లా ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కేజీ బియ్యానికి ఇస్తున్న రూపాయి కమీషన్‌ను రూ.3 పెంచాలని, గోదాముల నుంచి సరకులు దుకాణాలకు ఇళ్ల వద్దకే తీసుకెళ్లి రేషన్ సరకులు సరఫరా చేస్తున్న నేపథ్యంలో జోడెడ్లబండి అయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. ప్రస్తుతం అమలు చేస్తున్న క్యూఆర్ కోడ్ విధానాన్ని పునఃపరిశీలన చేసి పనిభారం తగ్గించాలన్నారు. సంఘ నాయకులు శివప్రసాద్, వెంకటేశ్వరరావు, బంగారాజు, పృథ్వీరాజ్, వీరాజు, రమేష్‌కుమార్, బాబూరావు, ఆయా మండలాల డీలర్లు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ.10 - మ.1 మీకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

ధవళేశ్వరం:	91212 29057	కడియం:	91212 29062
బొమ్మూరు:	91549 78039	సీతానగరం:	94935 92696
రాజానగరం:	98492 36167	కోరుకొండ:	80085 74213

సమస్య: రాజవోలు చర్చి వీధిలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. రాత్రి సమయంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
-దీపక్, స్థానికుడు

సమాధానం: సిబ్బందిని పంపి, దీపాలకు మరమ్మతులు చేయిస్తాం.
-శ్రీనివాసరెడ్డి, గ్రామకార్యదర్శి, రాజవోలు

సమస్య: బొమ్మూరు బీఎస్ఎన్ఎల్ టవర్ వెనుక వీధిలో చెత్త కుండీ లేదు. స్థానికులు ఖాళీ ప్రదేశాల్లో వ్యర్థాలు పారబోస్తున్నారు. తీవ్ర దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.
-బిందు, స్థానికురాలు

సమాధానం: పరిశీలించి, వ్యర్థాలను తరలించేలా సిబ్బందికి ఆదేశాలు ఇస్తాం.
-కాశీ, గ్రామ కార్యదర్శి, బొమ్మూరు

బొమ్మూరు, న్యూస్‌టుడే

కూడలిలో.. కష్టమే..!

దివాన్‌చెరువులో పైవంతెన పొడవు పెంచాలని పలువురి డిమాండ్

రాజానగరం, న్యూస్‌టుడే: దివాన్‌చెరువు ప్రాంతంలో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న పైవంతెన నిర్మాణం పొడవు పెంచాలని, లేనిపక్షంలో కొన్ని ఇబ్బందులు తలెత్తుతాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ రహదారి పండ్ల మార్కెట్ సమీపంలో ట్రాఫిక్ రద్దీ

దాదాపు 2.51 కిలోమీటర్లు

● నూతనంగా నిర్మిస్తున్న పైవంతెన పొడవు దాదాపు 2.51 కిలోమీటర్లు. రాజానగరం వైపు నుంచి వచ్చే మార్గంలో దివాన్‌చెరువు పండ్లమార్కెట్ కూడలి దాటిన తర్వాత సుమారు 50 మీటర్లు ప్రయాణిస్తే పైవంతెన ప్రారంభమవుతుంది.

● జాతీయ రహదారిపై జీరో పాయింట్ వద్ద కొవ్వూరు వైపునకు మలుపు తిరిగి గామన్ వంతెన మార్గంలోని ఆటోనగర్ కూడలి వద్ద కిందకు దిగుతుంది. వంతెన కిందికి దిగేచోట ఇబ్బంది లేకపోయినా, వంతెన ప్రారంభం వద్ద ప్రమాదాలు తప్పవని పలువురు ఆందోళన చెందుతున్నారు.

రద్దీతో తప్పని ఇక్కట్లు

పండ్లమార్కెట్ కూడలి సమీపంలో జాతీయ రహదారికి ఇరువైపులా మూడు కల్యాణ మండపాలు ఉన్నాయి. వివిధ శుభకార్యాల సమయంలో సాధారణ ట్రాఫిక్‌తో పాటు, ఆయా కార్యక్రమాలకు హాజరయ్యే వారి వాహనాలతో స్థానిక కూడలిలో రద్దీ నెలకొంటుంది. అదే సమయంలో వంతెన పైనుంచి కిందకు దిగే వాహనాలన్నీ వేగంగా ప్రయాణిస్తుంటాయి. ఆ సమయంలో ప్రమాదాలు తప్పవని పలువురు చెబుతున్నారు.

అటు తగ్గించి, ఇటు పెంచితే..

✦ ఈ నేపథ్యంలో పైవంతెన పొడవు పెంచి.. పండ్లమార్కెట్ కూడలి దాటిన తర్వాత వరుణ్ మోటార్స్ వద్ద గాని, ప్రభుత్వ పుస్తకాల గోదాము వద్ద గాని కిందకు దిగేలా ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

✦ అవసరమైతే గామన్ వంతెన మార్గంలో నిర్మాణ పొడవు తగ్గించి, ఆ మేరకు రాజానగరం వైపు పెంచితే ప్రయోజనకరంగా ఉంటుందని, సంబంధిత అధికారులు ఆలోచన చేయాలని పలువురు కోరుతున్నారు.

నూతన సంస్కరణలతో సంఘం అభివృద్ధి

ఎమ్మెల్యే గోరంట్లను కలిసిన నర్సరీ సంఘం సభ్యులు

కడియం: కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ సంఘం అభివృద్ధికి రానున్న రోజుల్లో నూతన సంస్కరణలు తీసుకురావాలని గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి సూచించారు. సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన బొరుసు సుబ్రహ్మణ్యం, ఇతర సభ్యులు సోమవారం ఎమ్మెల్యే గోరంట్లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కడియపులంక రైతాంగానికి ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం వారంతా తెదేపా రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్‌కిరణ్‌ను కలిశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మార్గాని సత్యనారాయణ, గట్టి సుబ్బారావు, బి.గోపి, పి.రాంజీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

స్తంభం.. పడితే ప్రమాదమే

రాజానగరం, న్యూస్‌టుడే : జాతీయ రహదారి గైట్ కళాశాల సమీపంలోని సర్వీసు రోడ్డులో ఉన్న విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా మారింది. అడుగు భాగంలో ఓవైపున విరిగిపోయి, కూలేందుకు సిద్ధంగా ఉంది. దీంతో రాకపోకలు సాగించే వారు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి..తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

విగ్రహాల భద్రతకు ప్రాధాన్యం

టి.నగర్, న్యూస్‌టుడే: రివర్ ఫ్రంట్ నిర్మాణంలో భాగంగా మహనీయుల విగ్రహాల విషయంలో ఎలాంటి అపోహలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. విగ్రహాల నిర్వాహకులు, సంబంధిత ప్రతినిధులతో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వివిధ అంశాలపై చర్చించారు.

సంక్షేమ పథకాలపై ప్రచారం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా సోమవారం తెదేపా నాయకులు ధవళేశ్వరం గ్రామంలో పర్యటించారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వం పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు ఎం.ప్రసాద్, జి.అప్పారావు, పి.రాజు, టి.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

బొమ్మూరు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల నగదు పంపిణీ చేస్తామని ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్ సోమవారం తెలిపారు. మొత్తం 19,529 మంది లబ్ధిదారులకు రూ.8.70 కోట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈనెల నుంచి కొత్తగా 20 స్పౌజ్ పింఛన్లు మంజూరయ్యాయన్నారు.

బాధ్యతల స్వీకరణ

కోరుకొండ, న్యూస్‌టుడే : కోరుకొండ ఎస్ఐగా ఆర్.శివాజీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

ఆర్.శివాజీ

ఆయన గతంలో గోకవరం, కోరుకొండ, రాజమహేంద్రవరం, బొమ్మూరు, కడియం, దేవరపల్లి, దెందులూరు ప్రాంతాల్లో పని చేశారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం ట్రాఫిక్ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

రాజానగరం, న్యూస్‌టుడే: గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు కోరారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చికర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం రాజానగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం అభినందనీయమన్నారు. అలాగే మిగిలిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఇదే అంశంపై రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు వినతిపత్రం అందజేశామన్నారు. సంఘం నాయకులు డి.సోమశంకర్, వి.సత్యనారాయణ, బి.కన్నారావు, వి.వి.వెంకటరమణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా

కోరుకొండ: విద్యార్థుల ఆరోగ్య భద్రతపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హెచ్చరించారు. దోసకాయలపల్లి జీఎస్‌హెచ్‌లో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న విద్యార్థులను సోమవారం ఆయన పరామర్శించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై వైద్య సిబ్బందితో మాట్లాడారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వసతిగృహాల్లో ఆహార పదార్థాల నాణ్యతను అధికారులు తరచూ తనిఖీ చేసి, ధ్రువీకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్‌కుమార్, నాయకులు ఎం.రాము, ఏ.శ్రీనివాస్, ఎం.శివరాం, ఏ.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాధిత విద్యార్థిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బలరామకృష్ణ

నిర్వహణ లేక అధ్వానంగా మారే..

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరులోని జిల్లా మహిళా ప్రాంగణంలో సరైన నిర్వహణ లేకపోవడంతో పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. పగిలిన కిటికీలు, ఎలిసిపోయిన రంగులతో భవనం కళావిహీనంగా కనిపిస్తుంది. సరైన భద్రత వ్యవస్థ లేకపోవడంతో రాత్రి సమయంలో పలువురు ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ప్రాంగణంలో తుప్పలు ఏపుగా పెరిగిపోవడంతో విషపురుగులు సంచరిస్తున్నారు. దీంతో శిక్షణకు హాజరవుతున్న అభ్యర్థులు భయాందోళన చెందుతున్నారు. సరిపడా నిధులు లేక, భవనానికి మరమ్మతులు చేపట్టడం లేదు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి, సరైన నిర్వహణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పనిచేయని బోర్లు.. అందని తాగునీరు

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ మండలం గాదరాడకు తాగునీటిని సరఫరా చేసే పంచాయతీ బోరు గత 7 నెలలుగా పని చేయడం లేదని, ఈ సమస్యపై పంచాయతీ సిబ్బందికి పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామానికి చెందిన తోరాటి శ్రీను, పి.నాగవిష్ణు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కలవచర్ల సమీపంలోని పోలవరం గట్టు వద్ద ఉన్న బోరు మరమ్మతులకు గురైనా.. పంచాయతీ సిబ్బంది స్పందించడం లేదని, గ్రామానికి తాగునీరు సరిగా అందడం లేదన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని సోమవారం తహసీల్దార్ సునీత, ఎంపీడీవో అశోక్‌కుమార్‌కు వినతిపత్రాలు అందజేశారు.

ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్థులు

రోడ్డుపైనే వ్యర్థాలు

కొంతమూరు పరిధిలో సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేదు. ఎక్కడపడితే అక్కడే వ్యర్థాలు పడేస్తున్నారు. అయోధ్యనగర్, శ్రీరామ్‌నగర్, బ్రాహ్మణఅగ్రహారం, కొంతమూరు-కాతేరు రోడ్డు తదితర ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల ఇళ్లలోని వాడుక నీరు రోడ్డు మీదకు వదిలేస్తున్నారు. దీంతో అటుగా రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీస్థలాల్లో తుప్పలు విపరీతంగా పేరుకుపోయాయి. పాములు, విష కీటకాల బెడద ఎక్కువగా ఉంది. కొంతమూరు పరిధిలో పారిశుద్ధ్యంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కొంతమూరు(బొమ్మూరు)

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

బొమ్మూరు, హుకుంపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు నిర్వహణ పనుల నేపథ్యంలో మంగళవారం పలు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శ్యామ్యూల్ సోమవారం తెలిపారు. ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పోలీస్‌క్వార్టర్స్, పద్మావతినగర్, ఎఫ్‌కేఎస్ స్కూల్ ఏరియా, కవలగొయ్యి, పిడింగొయ్యి, ట్రిప్స్ స్కూల్, అగ్రిగోల్డ్ ఏరియా తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు. హుకుంపేట సబ్‌స్టేషన్ పరిధిలోనూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో అంతరాయం ఉండొచ్చని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నిందితులకు జైలు, జరిమానా

సీతానగరం(కోరుకొండ), న్యూస్‌టుడే: మద్యం మత్తులో వాహనాలు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన అయిదుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనునాయక్ తెలిపారు. సీతానగరం మండలం బొబ్బిల్లంక వద్ద ఆదివారం అర్ధరాత్రి వాహనాలను తనిఖీ చేశామన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా... అతిగా మద్యం తాగి లారీ నడిపిన డి.నాగేశ్వరరావుకు 15 రోజుల జైలు శిక్ష, మరో నలుగురికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారన్నారు. వాహనదారులు బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేస్తూ, ప్రమాదాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ సూచించారు.

సకాలంలో ప్రయోజనాలు అందాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే : పోలీసు సిబ్బంది కుటుంబాలకు సకాలంలో ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ డి.నరసింహకిశోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాజమహేంద్రవరం జిల్లా పోలీసు కార్యాలయంలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబాలు, విశ్రాంత పోలీసుల సంక్షేమంపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన అయిదుగురు హోంగార్డులకు చెక్కులు అందజేశారు. ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, డీఎస్పీలు జీవన, శివప్రియ, రామకృష్ణ, ఇన్‌స్పెక్టర్లు పవన్ కుమార్‌రెడ్డి, పి.సంజీవ్‌కుమార్, ఏఏవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

కడియం, న్యూస్‌టుడే: కడియం మండలం మాధవరాయుడుపాలెం శ్మశానవాటిక రేవు వద్ద ఉన్న పంట కాలువలో గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి, సమాచారం ఇవ్వడంతో పోలీసులు పరిశీలించారు. చనిపోయిన వ్యక్తి వయసు 50 నుంచి 55 ఏళ్ల మధ్యలో ఉంటుందని, ఆకుపచ్చ, తెలుపు రంగు గళ్ల చొక్కా, నలుపురంగు షార్ట్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. గ్రామ వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడి బంధువులు ఎవరైనా ఉంటే కడియం పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సీఐ వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు.

సౌకర్యాలు.. సమకూరుతున్నాయ్..!

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సరైన నిర్వహణ లేకపోవడంతో కొన్నేళ్ల నుంచి అభివృద్ధికి దూరంగా ఉంది. ఇటీవల నిధులు సమకూరడంతో సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయి.

యంత్రంతో రహదారి పనులు చేస్తున్న దృశ్యం

ఇదీ పరిస్థితి..!

● వర్సిటీ ప్రధాన కార్యాలయానికి వెళ్లే రహదారి మొత్తం కంకర తేలి, అధ్వానంగా తయారైంది. ఈ సమస్యను ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దృష్టికి తీసుకెళ్లడంతో, రుడా నిధులు రూ.75 లక్షలు మంజూరు చేయించారని వీసీ డాక్టర్ డి.మునిరత్నం నాయుడు తెలిపారు. ఆ నిధులతో ప్రధాన ద్వారం నుంచి కార్యాలయం, వసతి గృహం సమీపం వరకు రహదారిని పునర్ నిర్మించే పనులు సోమవారం ప్రారంభమయ్యాయన్నారు.

● వర్సిటీలో ప్రధాన కార్యాలయం, సిబ్బంది గదులు ఉన్న భవనం బీటలు వారింది. పైకప్పునకు లీకులు, పాత విద్యుత్తు లైన్లతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో నీరంతా లీకవుతోంది. దీంతో భవనం మరమ్మతులకు ఆంధ్ర పేపర్‌మిల్లు సమకూర్చే రూ.46 లక్షలతో త్వరలోనే పనులు చేపట్టనున్నామని వీసీ తెలిపారు.

● రాజమహేంద్రవరం గెయిల్ సంస్థ రూ.10 లక్షల విలువైన ఫర్నీచర్‌ను వర్సిటీకి సమకూర్చనుందని వీసీ పేర్కొన్నారు.

● ప్రభుత్వం, వివిధ సంస్థల చేయూతతో రానున్న రోజుల్లో వర్సిటీలో పూర్తిస్థాయి సదుపాయాల కల్పనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

☛ తెలుగు యూనివర్సిటీకి నూతన హంగులు

ప్రహరీ నిర్మించాలి

✦ వర్సిటీలో సరైన విద్యుత్తు వ్యవస్థ లేకపోవడంతో రాత్రి సమయంలో ఎక్కడికక్కడ అంధకారం నెలకొంటుంది.

✦ ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్లు పాడైపోయాయి. తరచూ మరమ్మతులు చేస్తుండడంతో కొన్ని దీపాలు మాత్రమే వెలుగుతున్నాయి. మిగిలిన స్తంభాలపై దీపాలు లేదు.

✦ కొత్తగా విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు చేయాలని, బోర్డులు, ఫ్యాన్లు బిగించాల్సి ఉందని సిబ్బంది చెబుతున్నారు. వర్సిటీ స్థలం చుట్టూ సర్వే చేసి ప్రహరీ నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

సీఎస్ఆర్ నిధులతో మండపం నిర్మాణం

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ మండలం కోటి గ్రామంలో అడ్వాంటా కంపెనీ సీఎస్ఆర్ నిధులతో నూతనంగా నిర్మించిన మల్టీ ఫంక్షన్ హాల్‌ను సోమవారం సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పదేళ్లుగా సంస్థ అభివృద్ధిలో భాగస్వామిగా ఉన్న ఆర్గనైజర్ అడపా కనకరాజు చొరవ, ఉదారతను అభినందించారు. మల్టీఫంక్షన్ హాల్ నిర్మాణానికి కనకరాజు సొంత స్థలాన్ని విరాళంగా ఇచ్చారని, ఆయన సహకారంతోనే భవనాన్ని నిర్మించి గ్రామానికి అందజేయగలిగామన్నారు. సంస్థ ప్రతినిధులు రమేష్, నగేష్, చైతన్య వర్మ, రవికుమార్, రేణుక, స్థానికులు బాబీ, హరిబాబు తదితరులు పాల్గొని కనకరాజు సత్కరించారు.

కల్యాణ మండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రతినిధులు

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

కోరుకొండ, న్యూస్‌టుడే : శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఏలూరు హేలాపురి లయన్స్‌క్లబ్‌లో నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో బొబ్బిల్లంక గ్రామానికి చెందిన యువకవి, సామాజికవేత్త నక్కిన ధర్మేష్‌ను సత్కరించారు. సమాజంలో మానవ సంబంధాలు, ఆలోచనల విధానాన్ని వివరిస్తూ 'మసకబారుతున్న బంధాల వెన్నెల' శీర్షికతో ధర్మేష్ వినిపించిన కవిత పలువురిని ఆకట్టుకుంది. శ్రీశ్రీ కళావేదిక ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్, జాతీయ ప్రధాన కార్యదర్శి టి.పార్థసారథి, లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డి.సుబ్బారావు తదితరుల చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నట్టు ధర్మేష్ సోమవారం తెలిపారు.

ధర్మేష్‌ను సత్కరిస్తున్న అతిథులు

తెలుగు గుండెల్లో 'బాపు బొమ్మలు'

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగు కళ, సాహిత్య, సినీ రంగాల్లో చెరగని ముద్ర వేసిన మహనీయుడు బాపు ప్రజల గుండెల్లో నిత్య స్మరణీయుడని సీపీ బ్రౌన్ మందిరం నిర్వాహకుడు సన్నిధానం శాస్త్రి అన్నారు. సోమవారం గోదావరిగట్టున ఉన్న బాపురమణల విగ్రహం వద్ద బాపు 12వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రి మాట్లాడుతూ చిత్రకారునిగా, కార్టూనిస్టుగా, దర్శక, రచయితగా బహుముఖ ప్రజ్ఞతో రాణించిన బాపు తెలుగు చిత్రసీమలో చిరకాలం నిలిచి ఉంటారన్నారు. సున్నితమైన గీతలతో చక్కటి హావభావాలతో యువతుల బొమ్మలు గీసి చిత్రకారునిగా ప్రసిద్ధి చెందారన్నారు. మాదేటి రవిప్రకాష్, కాళహస్తి గురుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన లోపం... సంక్షేమానికి దూరం

వీఎల్‌పురం, న్యూస్‌టుడే : భవన నిర్మాణ రంగ కార్మికులకు కూటమి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను పునరుద్ధరించినప్పటికీ చాలామంది లబ్ధి పొందలేకపోతున్నారు. అవగాహన లోపం కారణంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అందించే పథకాలకు దూరమవుతున్నారు. బీవోసీ (బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్) గుర్తింపు కార్డులను పునరుద్ధరించుకోనివారు కొందరైతే.. అసలు ఇప్పటివరకు బీవోసీ కార్డు పొందని కార్మికులు వేల సంఖ్యలోనే ఉన్నారు.

గుర్తింపు కార్డులు లేని భవన నిర్మాణ కార్మికులు

భవన నిర్మాణ పనుల్లో నిమగ్నమైన కార్మికులు

బీవోసీ కార్డే ప్రామాణికం

☛ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా అందించే పథకాలకు బీవోసీ కార్డే ప్రామాణికం. వివరాలు కార్మిక శాఖ వద్ద నమోదు చేసుకుని బీవోసీ గుర్తింపు కార్డు పొందిన కార్మికులకే సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందే అవకాశం ఉంటుంది. ☛ ఇప్పటి వరకు గుర్తింపు కార్డు లేనివారు కార్మిక శాఖ కార్యాలయంలో రూ.110 చెల్లించి నమోదు చేయించుకోవాలి. గతంలో బీవోసీ కార్డు పొందిన వారు వాటిని పునరుద్ధరించుకోవాలి. ☛ గుర్తింపు కార్డులు ఉండి అర్హులైన వారు సంక్షేమ బోర్డు ద్వారా అందే పథకాల కోసం ఏపీ సేవల పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

కూటమి చొరవ

☛ రాజమహేంద్రవరం పరిధిలో సుమారు 25 వేల మందికిపైగా భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. వీరిలో 12 వేల మంది మంది గతంలో కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా గుర్తింపు కార్డులు పొందారు. ☛ వీరికి 2014-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అనేక పథకాలు అందేవి. గత వైకాపా ప్రభుత్వం వీటిని అటకెక్కించింది. దీంతో చాలా మంది కార్మికులు బీవోసీ కార్డులను పునరుద్ధరించుకోవడం మానేశారు. ☛ గత సర్కారు అటకెక్కించిన పథకాలను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. ఈ విషయం చాలా మంది కార్మికులకు తెలియకపోవడంతో కార్డుల పునరుద్ధరణకు ముందుకు రావడం లేదు.

ఇవీ ప్రయోజనాలు

☛ బీవోసీ కార్డు ఉన్న కార్మికుల పిల్లల వివాహానికి ప్రభుత్వం రూ.20 వేలు చొప్పున ఇద్దరికి సాయం అందిస్తుంది. ☛ అవివాహితురాలైన కార్మికురాలికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. తొలి రెండు కాన్పులకు రూ.20 వేల చొప్పున మంజూరు చేస్తుంది. ☛ ఆసుపత్రిలో ప్రసవించినట్లు ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, రేషన్‌కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. ☛ కార్మికులు సహజ మరణం పొందితే రూ.80 వేలు ఇస్తుంది.

మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి కృషి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: స్వయం సహాయక మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) వాకాటి కరుణ అన్నారు. సోమవారం రాజమహేంద్రవరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ప్రైవేటు సమావేశ మందిరంలో డీఆర్‌డీఏ-సెర్ప్, మెప్మా ఆధ్వర్యంలో అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు. మహిళా సంఘాలకు అందుతున్న బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాల ప్రగతి, మహిళా పారిశ్రామికవేత్తల యూనిట్ల గ్రౌండింగ్ తదితర అంశాలపై చర్చించారు. మహిళా సంఘాల సభ్యుల ఆర్థిక లావాదేవీలను సులభంగా పర్యవేక్షించేందుకు 'మన డబ్బులు- మన లెక్కలు' యాప్‌ను ప్రతి ఎస్‌హెచ్‌జీ సభ్యురాలి మొబైల్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయించాలన్నారు. అనంతరం ఎస్‌హెచ్‌జీల జిల్లా సమాఖ్య సభ్యులు సీఈవోకు జ్ఞాపిక అందజేశారు. సెర్ప్ డైరెక్టర్ సుధాకరరావు, డీఆర్‌డీఏ పీడీ బి.నగేష్, ఏపీడీ సత్యంనాయుడు, మెప్మా పీడీ పి.కనకరాజు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, సీవోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సెర్ప్ సీఈవో కరుణకు జ్ఞాపిక అందిస్తున్న ఎస్‌హెచ్‌జీ జిల్లా సమాఖ్య సభ్యులు

ఐక్య పోరాటాలతో హక్కుల సాధన

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, హక్కులు, ఆత్మగౌరవం, ఆర్థిక ప్రయోజనాల సాధనకు 'ఏపీ జేఏసీ అమరావతి' ఆధ్వర్యంలో దశలవారీ పోరాటాలకు ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం 'సీఎం సార్.. మా డబ్బులు మాకివ్వండి' అనే నినాదంతో చరవాణుల్లో డీపీలు పెట్టి నిరసన తెలుపుతామన్నారు. 11న జిల్లా కేంద్రంలో కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి తదుపరి ఉద్యమ కార్యాచరణపై చర్చిస్తామని పేర్కొన్నారు.

నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘాల ప్రతినిధులు

పాత బిల్లు చూపి.. సామగ్రి చోరీ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: పాత బిల్లులు చూపి రూ.20 వేల విలువైన సామగ్రి చోరీ చేసిన ఘటన మూడో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. నగరంలోని క్వారీమార్కెట్ సమీప డీమార్ట్‌లో పాత బిల్లు చూపి కొత్తగా సామగ్రిని తీసుకెళ్లిపోయారు. స్టాకు పరిశీలనలో విషయం తెలియడంతో డీమార్ట్ ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులు తునికి చెందిన దంపతులని తెలిసింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

(c) eenadu

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు కరిష్మా

గోపాలపురం : తమ పాఠశాల విద్యార్థిని పి.కరిష్మా రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు జగన్నాథపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎన్ఎస్ఎస్ఎల్ కుమారి తెలిపారు. బ్రాహ్మణగూడెంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటి వచ్చేనెల 11,12,13 తేదీల్లో మార్కాపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఆమెను, శిక్షణ ఇచ్చిన పీడీ జి.చంద్రశేఖర్‌ను ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

వాసవీ అమ్మవారి ఆలయ ప్రతిష్ఠ

నల్లజర్ల, న్యూస్‌టుడే: దూబచర్లలో వాసవీ కన్యకాపరమేశ్వరి విగ్రహ, నూతన ఆలయ ప్రతిష్ఠ సోమవారం జరిగింది. వేద పండితుడు రుద్రమూర్తి ఆధ్వర్యంలో వాస్తు పూజ, గణపతిహోమం, అమ్మవారికి అష్టోత్తరాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన గంగిశెట్టి వెంకట భిక్షారావు రూ.8 లక్షలు అందించడంతో నూతన ఆలయ నిర్మాణం జరిగింది. ప్రారంభం కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి సొసైటీలు కృషిచేయాలి

ఆధునికీకరించిన సహకార సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న శేషారావు

నిడదవోలు, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి సహకార సంఘాలు కృషి చేయాలని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్, తెదేపా నిడదవోలు నియోజకవర్గ సమన్వయకర్త బూరుగుపల్లి శేషారావు అన్నారు. ఆధునికీకరించిన శంకరాపురం సహకార సంఘ భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందేలా ఆధునిక వసతులతో భవనం అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పి.లీలాభాస్కర్లు, సభ్యులు గిద్దా శ్రీధర్, పడాల బ్రహ్మాజీ, తెదేపా, భాజపా మండల అధ్యక్షులు వెలగన సూర్యారావు, బ బాలాజీ, పట్టణ అధ్యక్షుడు గూడూరి నరసింహరాజు, బండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల సందర్శనతో పరిజ్ఞానం

పరిశ్రమ వద్ద విద్యార్థులు, అధికారులు, ఉపాధ్యాయులు

ఉండ్రాజవరం : విద్యార్థులు పరిశ్రమలను సందర్శించడం ద్వారా విజ్ఞానం పెంపొందుతుందని ప్రాజెక్టు అధికారి వి.రామకృష్ణ, సీఈ ఎం.కౌటిల్య అన్నారు. స్కిల్ ట్రీ, ఎన్ఎస్‌డీసీ సంయుక్త ఆధ్వర్యంలో ఒకేషనల్ విద్యలో భాగంగా ఉండ్రాజవరం ఉన్నత పాఠశాలకు చెందిన 9, 10 తరగతుల విద్యార్థులు సోమవారం స్థానిక కోస్టల్ ఆగ్రో పరిశ్రమను సందర్శించారు. వృథా సామగ్రితో ముడి సరకు తయారీ విధానాన్ని పరిశీలించారు. వివిధ విభాగాల గురించి సిబ్బంది అవగాహన కల్పించారు.

ఏబీవీపీ నూతన కార్యవర్గ ఎన్నిక

ఎన్నికైన సభ్యులు

నిడదవోలు : అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) నిడదవోలు పట్టణ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిడదవోలు బాగ్ కన్వీనర్ గుడ్ల మోక్షేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా మహమ్మద్ సబీర్ అహ్మద్, కంటంశెట్టి సూర్యనారాయణ, కార్యదర్శిగా కొల్లి రోహిత్, సంయుక్త కార్యదర్శులుగా బండి ఘనరామ్ సాయి, కోయి తేజవీరేంద్ర, సోషల్ మీడియా కన్వీనర్‌గా తలుపురి మణికంఠ, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్‌గా తలుపురి సాయి, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్‌గా కాకర్ల కిషోర్, కేలో భదర్ కన్వీనర్‌గా డొర్రా డేనియల్, కార్యవర్గ సభ్యులుగా పాతంశెట్టి తరుణ్ శాంతికుమార్ ఎన్నికయ్యారు.

వారానికి ఒక రోజే ఆయుష్ సేవలు

● నిడదవోలు ఆయుర్వేద ఆసుపత్రిలో వసతులున్నా అందని వైద్యం

న్యూస్‌టుడే, నిడదవోలు

నిడదవోలు గాంధీనగర్‌లో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో దాతల సహకారంతో అవసరమైన సదుపాయాలు కల్పించినా వైద్యులు లేక సేవలు నిలిచిపోయాయి. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంతో పాటు, పరిసర గ్రామాల్లోని ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో 2017లో ఓ చిన్న గదిలో నేచురోపతి డిస్పెన్సరీ ఏర్పాటు చేశారు. తర్వాత నాలుగేళ్ల వరకు ప్రజలకు ఎటువంటి వైద్యసేవలు అందలేదు. 2021లో కొవ్వూరు నుంచి ఒక వైద్యాధికారిని తాత్కాలికంగా నియమించి ఓపీ సేవలు ప్రారంభించారు. వారానికి మూడు రోజుల ప్రాతిపదికన ఇక్కడ ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవలు అందేవి. అయితే అక్కడ కనీసం ప్రాథమిక సదుపాయాలు లేకపోవడంతో స్థానిక దాతలతోపాటు రోటరీ క్లబ్, పెన్షనర్స్ అసోసియేషన్, సీనియర సిటిజన్స్ అసోసియేషన్ వంటి పలు సంస్థల సహకారంతో సదుపాయాలు కల్పించారు. అయితే కొవ్వూరులో పని చేస్తున్న వైద్యుడు బదిలీ కావడంతో ప్రస్తుతం వారానికి ఒక రోజు మంగళవారం మాత్రమే ఇక్కడకు వచ్చి రోగులను చూస్తున్నారు. పోలవరం సమీపంలోని కామరాజుపాలెం ఆసుపత్రి వైద్యుడే కొవ్వూరు, నిడదవోలు, ఆత్రేయపురం ఆసుపత్రులను డిప్యుటేషన్‌పై చూస్తున్నారు.

నిడదవోలు గాంధీనగర్‌లోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల

ఈ వైద్యశాలలో కనీసం డాక్టర్, రోగులు కూర్చునేందుకు ఫర్నీచర్ కూడా ఉండేది కాదు. దీంతో ముందుగా ఫర్నీచర్ సమకూర్చారు. ఆవరణంతా పిచ్చిమొక్కలు పెరిగి, విషపురుగులు సంచరిస్తుండడంతో ఆసుపత్రికి రావాలంటేనే భయపడేవారు. దీంతో వాటిని తొలగించి రహదారి నిర్మించారు. ఆయుర్వేద వైద్యసేవల ప్రాధాన్యతతో పాటు, వైద్యాధికారి పంచకర్మలో పీజీ అర్హతలను గుర్తించి

ఫర్నీచర్ మొదలు..

స్టీమ్ ఛాంబర్, ఐరన్ మంచాలు అందించి పంచకర్మ చికిత్సలు రోగులకు అందించారు. 2023-24లో అప్పటి రోటరీక్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు విద్యుత్తు పునరుద్ధరణ, తాగునీటి సదుపాయం, రహదారి నిర్మాణంతోపాటు వైద్యశాలకు తలుపులు ఏర్పాటు చేయించారు. నిడదవోలు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బూరుగుపల్లి లక్ష్మీపతి ఆయుష్ యోగా హాల్‌ను వారి కుమారుడు బూరుగుపల్లి రాము ఆర్థిక సహకారంతో నిర్మించారు. ఇలా సుమారు రూ.8 లక్షలు వెచ్చించి సదుపాయాలు కల్పించారు. ప్రభుత్వం రూ.లక్ష మంజూరు చేయగా అదనపు పంచకర్మ పరికరాలు కొనుగోలు చేశారు. స్థానిక ఆయుర్వేద వైద్యశాలలో వైద్యులు లేక రోగులకు సేవలు అందడం లేదని, పూర్తిస్థాయి వైద్యుడిని నియమించాలని కోరుతూ జన ఆరోగ్య సమితి సభ్యులు ఇటీవల ఏలూరులో రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పి.కృష్ణవేణిని కలిసి వినతిపత్రం అందించారు.

వైద్యులు, సిబ్బందిని నియమించాలని ధర్నా

ఆసుపత్రి వద్ద నినాదాలు చేస్తున్నవాకర్స్ క్లబ్‌ల సభ్యులు

నిడదవోలు గాంధీనగర్‌లోని ఆయుర్వేద ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బందిని నియమించాలని కోరుతూ వాకర్స్, మహిళా వాకర్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో సోమవారం ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహించారు. స్థానిక ఆయుర్వేద ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు లేకపోవడంతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయుర్వేద వైద్యం పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలని, పేద ప్రజలకు నాణ్యమైన ఆయుర్వేద వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని వాకర్స్ క్లబ్ మాజీ గవర్నర్ శనగన కృష్ణమూర్తి కోరారు. కార్యక్రమంలో క్లబ్‌ల అధ్యక్షులు ఎన్.వెంకటరమణ, సరిపల్లి మాధవి, సభ్యులు ముంగండి చిట్టిబాబు, కరుటూరి శ్రీనివాస్, ఆముజాల శ్రీనివాసరావు, అడ్డాల సత్యప్రభాకర్, నెక్కంటి లక్ష్మీనారాయణ, ఎస్ఎన్ఎం షరీఫ్, జల్లి చంద్రహాస్, జానుపాముల శ్రీనివాసరావు, దుర్గాదేవి, సరిపల్లి లక్ష్మి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రైళ్ల రాకపోకలకు అంతరాయం

నిడదవోలు, న్యూస్‌టుడే : కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో గూడ్స్ రైలు సోమవారం ఉదయం పట్టాలు తప్పడంతో పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడి, ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. నిడదవోలు రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌తోపాటు, ప్యాసింజర్ రైళ్లు, తాడేపల్లిగూడెం-నిడదవోలు మధ్య నవాబ్‌పాలెం రైల్వేస్టేషన్‌లో విశాఖపట్టణం వెళ్లే రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయాయి. సమీప స్టేషన్లలో దిగాల్సిన ప్రయాణికులు నిడదవోలు-తాడేపల్లిగూడెం రహదారిపైకి చేరుకున్నారు. ఆటోలు అందుబాటులో లేకపోవడంతో కాలినడకన వెళ్లిపోయారు.

జగనన్న కాలనీల్లో వసతులు కల్పించాలి

ఉండ్రాజవరం : జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని బహుజన స్టూడెంట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మాపు చంద్రరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు.

అమ్మిరాజు దంపతులకు సత్కారం

దేవరపల్లి : యర్నగూడెం పంచాయతీ కార్యదర్శి అత్తులూరి అమ్మిరాజు ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఎంపీడీవో సీహెచ్ నాగార్జునరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. అమ్మిరాజు, వెంకటలక్ష్మి దంపతులను ఎంపీపీ కెవికె.దుర్గారావు, పంచాయతీ కార్యదర్శులు సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో 14 అర్జీలు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : అర్జీల పరిష్కారంలో మండల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కొవ్వూరు ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారిణి సుగుణకుమారి అన్నారు. కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి డివిజన్ స్థాయిలో 14 మంది నుంచి అర్జీలు స్వీకరించారు. రీసర్వే లోపాలు, భూ ఆక్రమణలు, పాసు పుస్తకాల మంజూరు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై వీటిని అందించారు. త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయా శాఖల అధికారులకు ఆమె సూచించారు.

క్రీడా దుస్తులు అందజేత

దేవరపల్లి: మండలంలోని దుద్దుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలోని క్రీడాకారులకు స్థానికుడు, సౌజన్య డెయిరీ ఫారమ్ యజమాని పాముల ఫకీర్ రూ.15 వేలు విలువ గల క్రీడా దుస్తులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను ప్రధానోపాధ్యాయుడు పి.వీర్రాజు సత్కరించారు. వ్యాయామోపాధ్యాయులు ఆచంట వెంకటేశ్వరరావు, కోడి రామ్ కుమార్, నసీం బేగం, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

దేవరపల్లి : మండలంలోని గౌరీపట్నానికి చెందిన జనసేన క్రియాశీల సభ్యురాలు సుధారాణి ఇటీవల అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఆమె కుటుంబాన్ని పార్టీ నాయకురాలు దిరిశిన ఫాతిమారాణి సోమవారం పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రాము, నాయకులు పాల్గొన్నారు.

◆ నల్లజర్ల : ఇటీవల మృతి చెందిన సుభద్రపాలెం భగత్‌సింగ్ కాలనీకి చెందిన పనుకుమాటి కమల, పెనుమాక చిరంజీవి కుటుంబ సభ్యులను తెదేపా మండలశాఖ ప్రధాన కార్యదర్శి బొర్రా వీర వెంకట సత్యనారాయణ సోమవారం పరామర్శించి రూ. 5 వేలు చొప్పున అందజేశారు. ఆయన వెంట నాగరాజు, నాగు, జీవన్, వెంకట్రావు తదితరులు ఉన్నారు.

వికసిత్ కొవ్వూరు సాకారానికి కార్యాచరణ

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : వికసిత్ కొవ్వూరు సాకారమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర తెలిపారు. జనతా వారధి కార్యక్రమంలో అందిన అర్జీల పరిష్కారంలో భాగంగా కొవ్వూరు పురపాలక కమిషనర్ జి.సందీప్‌ను సోమవారం కలిశారు. నాయకులతో కలసి పట్టణంలో గుర్తించిన సమస్యలపై వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ పట్టణ పరిధిలోని చాలా ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదని, గుత్తావారి చెరువు సమీపంలోని ప్రభుత్వ కాలనీకి వెళ్లే రహదారి ప్రమాదకరంగా ఉందన్నారు. అచ్చాయమ్మకాలనీలో మురుగు పారుదల వ్యవస్థ అధ్వానంగా మారిందని, రాజీవ్‌కాలనీలోని డ్రెయిన్ అవుట్‌లెట్ మురుగు పారేందుకు వీలుగా లేదని, దోమల బెడద, తాగునీటి సమస్యలు వెంటాడుతున్నాయన్నారు. పట్టణం నుంచి నందమూరు వెళ్లే రోడ్డు గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలు సక్రమంగా లేవన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరామన్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పిల్లలమర్రి మురళీకృష్ణ, పట్టణ అధ్యక్షుడు చెరుకూరి సాయిరామకృష్ణంరాజు, మడిచర్ల రామచంద్రరావు, ఆలపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి అందిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర

'ముఖ ద్వారం రంగు మారిస్తే సహించం'

నల్లజర్ల, న్యూస్‌టుడే: దూబచర్ల పంచాయతీ పరిధిలోని వైఎస్సార్- వసంత్ కాలనీ ముఖద్వారం రంగులు మారిస్తే సహించేది లేదంటూ వైకాపా శ్రేణులు సోమవారం నిరసన తెలిపారు. సెప్టెంబరు 2న దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆ కాలనీ వద్ద ఉన్న ముఖద్వారానికి వైకాపా శ్రేణులు తమ పార్టీ రంగులు వేయించారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి మహిళాదేవి అక్కడకు చేరుకుని ముఖద్వారానికి పార్టీ రంగులు వేయకూడదని, వాటిని తొలగించి తెలుపు రంగు వేయాలని వారికి సూచించారు. దీనిపై వారు ఆమెతో వాగ్వాదానికి దిగి నిరసన తెలిపారు. సమాచారం అందుకున్న సీఐ రవికుమార్, ఎస్సై ఆంజనేయబాబు అక్కడకు చేరుకుని వైకాపా శ్రేణులను అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ కాలనీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఏర్పడిందని, రాజశేఖర్‌రెడ్డిపై ఉన్న అభిమానంతో వైకాపా ఆవిర్భావం తర్వాత స్థానికులు సొంత సొమ్ముతో ముఖద్వారం నిర్మించి వైకాపా రంగులు వేయిస్తున్నారని, ఇప్పుడు వాటిని తొలగించమనడం సబబు కాదని వైకాపా మండల అధ్యక్షుడు వెల్లంకి సుబ్రహ్మణ్యం, నాయకుడు వామిశెట్టి పరమేశ్వరరావు అన్నారు.

రూ. 3 కోట్లతో అభివృద్ధి చేసినా పార్టీ జెండాలైనా కట్టలేదు..

కాలనీ ముఖ ద్వారానికి వైకాపా రంగులు వేయాలని ఆ పార్టీ శ్రేణులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కూచిపూడి ఉదయ్‌భాస్కర్ విమర్శించారు. దూబచర్లలో తన నివాసం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత తెదేపా, ఇప్పటి కూటమి ప్రభుత్వం హయాంలో రూ.3 కోట్ల వ్యయంతో ఆ కాలనీకి సీసీ రోడ్లు, భూగర్భ డ్రెయిన్లతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసినప్పటికీ అక్కడ పార్టీ జెండాలు కట్టి హడావుడి చేయలేదన్నారు. సమావేశంలో కాకర్ల రామకృష్ణ, మైనం సింహా, అప్పసాని రాంబాబు, విజయరత్నం, నారాయణ, జనసేనపార్టీ నాయకుడు పురేళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వరకట్నం వేధింపులపై కేసు

కొవ్వూరు పట్టణం : అధిక కట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని వివాహిత పట్టణ పోలీసులను ఆశ్రయించారు. కొవ్వూరు ఆచంట వారి వీధికి చెందిన యర్రంశెట్టి కళాప్రపూర్ణ అదే వీధిలో ఉండే తోటకూర దుర్గారావును 2025లో ప్రేమ వివాహం చేసుకున్నారు. పెళ్లయిన కొన్ని రోజులకే భర్త దుర్గారావు, అత్త, మామ, ఆడపడుచు కట్నం తీసుకురాలేదని వేధిస్తున్నారు. కట్నం ఇవ్వకుంటే మరొకరిని పెళ్లి చేసుకుంటానని భర్త బెదిరించడంతోపాటు మద్యానికి బానిసయ్యాడు. సోమవారం ఉదయం భర్త, అత్త, మామ, ఆడపడుచు తనను బంధించి చంపుతామని బెదిరించారని కళాప్రపూర్ణ ఫిర్యాదు చేయడంతో హెడ్‌కానిస్టేబుల్ సాంబమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళల అదృశ్యంపై..

నిడదవోలు : వివాహిత అదృశ్యంపై సోమవారం కేసు నమోదు చేసినట్లు సమిశ్రగూడెం ఎస్సై బాలాజీ సుందరరావు తెలిపారు. వివరాల ప్రకారం చాగల్లు మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళను భర్త ఈనెల 28న నిడదవోలు మండలంలోని ఆమె అక్క ఇంటి వద్ద దింపి వెళ్లారు. అప్పటి నుంచి ఆమె కనిపించలేదని ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు పట్టణ పరిధిలో నివాసం ఉంటున్న వివాహిత ఈనెల 17న రాత్రి 7 గంటలకు బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆమె తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. హెడ్‌కానిస్టేబుల్ ఎంవీవీ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హరకేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి వినతి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : శతాబ్దానికి పూర్వం నిర్మించిన హరకేశ్వరస్వామి ఆలయం శిథిలస్థితికి చేరుతోందని.. పుష్కరాల పనుల్లో భాగంగా దీనిని పునర్నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. చిడిపిలోని శివాలయం వద్ద సోమవారం గ్రామ నాయకుడు పామెర్ల నగేష్ మాట్లాడుతూ ఈ ఆలయాన్ని 120 ఏళ్ల క్రితం నిర్మించారన్నారు. రాతి ఫలకలతో కట్టినందున పాచి గోడలు, పైకప్పు నీరు కారుతోందన్నారు. ప్రాంగణం పల్లంగా ఉండటంతో చిన్నపాటి వర్షం వచ్చినా ఆలయంలోకి నీరు చేరి చెరువులా మారుతోందన్నారు. 2003 పుష్కరాల సమయంలో చిన్నపాటి మరమ్మతులు చేశారని, ఆ తర్వాత పనులు చేయలేదన్నారు. ఇప్పటికైనా దేవాదాయశాఖ, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చి ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలన్నారు. పి.దేవి, నీరుకొండ సత్యవతి, చిట్టూరి ప్రసాదరావు, జుజ్జవరపు రాజశేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

జాతీయ భావం పెంపే సంకల్పం

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : భారతీయ సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాల వైశిష్ట్యాన్ని తెలియజేసి విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందించడమే తమ సంకల్పమని భారత్ వికాస్ పరిషత్ విశాఖ ప్రాంత సంస్కార్ ప్రముఖ్ డాక్టర్ యల్లాప్రగడ రమేష్ అన్నారు. పరిషత్ ఆధ్వర్యంలో 'భారత్ కో జానో' (భారతదేశాన్ని తెలుసుకో) అనే అంశంపై కొవ్వూరులోని 12 పాఠశాలల్లో సోమవారం రాత పరీక్ష నిర్వహించారు. జూనియర్స్ విభాగంలో (8, 9, 10 తరగతులు) 467 మంది, సీనియర్స్ విభాగం (9, 10, ఇంటర్)లో 370 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు రమేష్ తెలిపారు. ప్రథమ స్థానంలో నిలిచిన వారికి సెప్టెంబరు 11న మరలా పరీక్ష నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పరిషత్, పురుషోత్తమ శాఖ ప్రతినిధులు జీబీవీ సుబ్రహ్మణ్యం, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యాంశాలను స్వీయ అధ్యయనం చేసుకోవాలి

మాట్లాడుతున్న విశ్రాంత సీనియర్ శాస్త్రవేత్త కె.ఎస్.ఎన్.రావు

నల్లజర్ల, న్యూస్‌టుడే: చరవాణి భవిష్యత్తును శాసిస్తోందని, దానిని విజ్ఞానానికే వినియోగించాలని, తరగతి గదిలో విన్న అంశాలను స్వీయ అధ్యయనం చేసుకోవాలని విశ్రాంత సీనియర్ శాస్త్రవేత్త కె.ఎస్.ఎన్.రావు పేర్కొన్నారు. సోమవారం ప్రకాశరావుపాలెంలోని వైజ్ ఇంజినీరింగ్ కళాశాలను ఆయన సందర్శించి బి.టెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. లక్ష్యాలను నిర్దేశించుకుని, కఠోర శ్రమతో కలలను సాకారం చేసుకోవాలన్నారు. విద్యార్థులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఎంతో కీలకమన్నారు. ఇంజినీరింగ్ లేని రంగాన్ని ఊహించలేమని, ఇంజినీరింగ్ చదవడమంటే దేశ నిర్మాణంలో భాగం పంచుకోవడమేనన్నారు. అనంతరం ఆయనను కళాశాల యాజమాన్యం సత్కరించింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల కార్యదర్శి ఆకుల త్రిమూర్తి, ప్రిన్సిపల్ సాంబశివరావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానం.. అధ్వానం

కొవ్వూరులోని గోష్పద క్షేత్రం గట్టుపై ఉన్న ఉద్యానం నిర్వహణ కొరవడింది. పిచ్చిమొక్కలు, పుట్టలు పెరిగి విష పురుగులు సంచరిస్తున్నాయి. గట్టు హద్దుగా నిర్మించిన రెయిలింగ్ పలుచోట్ల ధ్వంసమవుతోంది. ఉద్యానంలో దీపాలు కూడా సరిగా వెలగడం లేదు. ఈ అంశాలను పురపాలక కమిషనర్ జి.సందీప్ దృష్టికి తీసుకెళ్లగా పుష్కరాల కార్యాచరణలో గట్టును ఆధునికీకరించే ప్రణాళిక ఉందని, ప్రస్తుతం ఉద్యానంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.
– న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

దుర్గా మల్లేశ్వరస్వామికి పూజలు

ఉండ్రాజవరం : శ్రావణ మాసం సోమవారాన్ని పురస్కరించుకుని కె.సావరంలో కొలువైన దుర్గామల్లేశ్వర స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, విశేష అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

నిడదవోలు : ఆర్డీఎస్ఎస్ పనులు చేపడుతున్నందున కాటకోటేశ్వరం, ఉనకరమిల్లిలో మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని సంబంధిత ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మురుగు నిలిచిపోయి అవస్థలు

సమస్య: పెద్దగూడెంలో గ్రామ శివారులోని ఇందిరమ్మ కాలనీలో మురుగు నీరు నిలిచిపోయి పరిసరాలు అధ్వానంగా మారాయి. పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం ఉండడం లేదు. **-శ్రీనివాస్, ఇందిరమ్మ కాలనీ**

సమాధానం: మురుగు నిలిచిపోకుండా చర్యలు చేపడతాం. **-అనురాధ, పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే, గోపాలపురం

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కొవ్వూరు: 80085 74497
నిడదవోలు: 80085 74501,
గోపాలపురం: 91212 29084

ప్రకటన

In the Court of the Civil Judge; (Senior Division): Tanuku
F.D.I.A No.02/2026 in O.S.No.52/2023
Between:
మేక వీర ప్రతాప్ చౌదరి ...పిటిషనర్ / వాది
మరియు
బలువు నాగలక్ష్మి మంగతాయారు ...రెస్పాండెంటు / ప్రతివాది
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాది:
బలువు నాగలక్ష్మి మంగతాయారు, W/o సత్యనారాయణ, హిందు, స్త్రీ 42 సం॥లు, బిజినెస్, డో.నెం.17-25-4/2, కరుటూరి వారి వీధి, ఉండ్రాజవరం రోడ్, తణుకు టౌన్ & మండలం. పై నెంబరు దావా గ్రంథములో మీరు ప్రతివాది అయివున్నారు. O.S.No.52/2023 లో వాది డిక్రీ పొందివున్నారు. F.D.I.A No.02/2026 మీరు రెస్పాండెంటు / ప్రతివాది అయివున్నారు. పై నంబరు దావా గ్రంథము F.D.I.A No.02/2026 నందు శ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు 23.09.2026న మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేయవలసినదిగా, అట్లు కానియెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
నీలం హరీష్ నాయుడు L.L.B
అడ్వకేట్, తణుకు, సెల్: 92932 22187

పైవంతెన స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం

నిడదవోలు ఆర్వోబీ నిర్వహణపై అధికారుల నిర్లక్ష్యం కారణంగా భవిష్యత్తులో ఇబ్బందులు తప్పేలా లేవు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కాలినడక బాటలు, కిందకు దిగే మెట్లు సగం మేర విరిగిపోయి, కొన్నిచోట్ల రెయిలింగ్ లేక పాదచారులు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా పోలీస్ స్టేషన్ సమీపంలో ఆర్వోబీ మెట్ల స్తంభాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో కింద భాగం దెబ్బతిని సిమెంట్ పెచ్చులుగా ఊడి ఊచలు బయటకు వచ్చి ప్రమాదకరంగా మారింది. స్తంభం వద్ద మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

అడుగుకో గుంత.. ఆపై బురద

దేవరపల్లి మండలం దుద్దుకూరులోని చెరుకు మిల్లి వెళ్లే రహదారి కూడలిలో గుంతల కారణంగా వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. బండరాళ్లు తరలిస్తున్న క్వారీ టిప్పర్లు ఈ మార్గంలో తిరుగుతుండడంతో గుంతలు రోజురోజుకి పెద్దవవుతున్నాయి. వాటిలో చేరిన నీరు భారీ వాహనాల రాకపోకల సమయంలో అటుగా వెళ్లేవారిపై పడుతున్నాయి. దేవరపల్లి నుంచి కొవ్వూరు వెళ్లడానికి కీలక మార్గం కావడంతో ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. సంబంధిత శాఖ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. దీనిపై ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ విజయ్‌ను వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి గుంతల పూడ్చివేతకు చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

శిథిల భవనంలోనే పశువైద్య సేవలు

ఉండ్రాజవరంలో సుమారు 50 ఏళ్ల కిందట నిర్మించిన పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరింది. చికిత్సకు వినియోగించే బోను కమ్మెలు తుప్పు పట్టి విరిగిపోయాయి. భవనం గోడలు బీటలు తీశాయి. తలుపులు చెద పట్టి విరిగి పోయాయి. గోడలపై పిచ్చి మొక్కలు పెరిగాయి. ప్రహరీ కూలిపోయింది. గేటు లేకపోవడంతో భద్రత కొరవడింది. వర్షం కురిసినప్పుడు కార్యాలయం లోపల వర్షపు నీరు చేరుతుండడంతో దస్త్రాలు, మందుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. నూతన భవనం నిర్మించాలని పశుపోషకులు కోరుతున్నారు. భవనం దుస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, నూతన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని పశువైద్యాధికారి శ్రీనివాసవర్మ తెలిపారు. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

చేపల చెరువు నందు చేపలు పెంచుకొను లైసెన్సు హక్కునకు టెండరు-కం-బహిరంగ వేలం పాట ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, మద్దూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆంజనేయ స్వామివారి దేవస్థానమునకు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల కొవ్వూరు మండలం, మద్దూరు గ్రామం గల ఈ క్రింది పట్టిక నందు చూపిన చేపలచెరువు నందు చేపలు పెంచుకొని తీసుకొని పోవు లైసెన్స్ హక్కునకు దేవదాయ ధర్మదాయ శాఖ చట్టం 30/1987, జి.ఓ.యం.యస్.నెం.866 రెవెన్యూ (ఎండోమెంట్స్) డిపార్టుమెంటు తేది 08.08.2003 మరియు జి.ఓ.యం.యస్.నెం.426 రెవెన్యూ (ఎండోమెంట్స్) డిపార్టుమెంటు తేది 9.11.2015 అనుసరించి ది.15.09.2026 తేదీ ఉదయం గం.11.00 లకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షములో టెండరు-కం-బహిరంగ వేలం ద్వారా లీజుకు ఇవ్వబడును. సీల్డ్ టెండర్లు ది.15.09.2026 తేదీ ఉదయం గం.11.00లు వరకు స్వీకరించి పాట అయిన తదుపరి టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. పాటకాలమందు ప్రతీ పాటదారు తన స్థితి గతులకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకములు లేదా రిజిష్టరు దస్తావేజులు దేవస్థానం అధికారులకు సమర్పించి సదరు షెడ్యూలులో తెలిపిన విధముగా ప్రథమ ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను మరియు ఈ క్రింది పట్టిక నందు చూపిన ప్రకారం ప్రతి పాటదారు సాల్వెన్సీ సర్టిఫికెట్ దాఖలు చేయవలెను.

వ నెం.	దేవస్థానం పేరు	ఆర్.యస్. నెం.	విస్తీర్ణం య సెం.	ధరావతు రూ	కౌలు కాల పరిమితి	సాల్వెన్సీ రూ.	వేలం పాట జరుగు ప్రదేశం, తేదీ, సమయం
1	శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానం, మద్దూరు గ్రామం, కొవ్వూరు మండలం, తూ.గో.జిల్లా.	255/1, 3 మద్దూరు	5.80	25000	26.10.2026 నుండి 25.10.2029 వరకు (3సం.రం.లు)	3,00,000	శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం మద్దూరు గ్రామం ది.15.09.2026 ఉదయం గం.11.00 లకు

షరతులు: వేలం పాట షరతులు, ఇతర వివరములకు నిడదవోలు నందు గల దేవస్థానం కార్యాలయం పనిచేయు వేళలలో కార్యనిర్వహణాధికారి వారిని అడిగి తెలుసుకొనవచ్చును.
గ్రామం: మద్దూరు
తేది: 01-09-2026.
K.మోహన్ వంశీ, కార్యనిర్వహణాధికారి,
సెల్ నెం. 9493128564

(c) eenadu

మండపేట

• మండపేట • అనపర్తి

దాతకు స్వామివారి చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఛైర్మన్

అన్నదాన ట్రస్టుకు విరాళం

అయినవిల్లి, న్యూస్‌టుడే: అయినవిల్లి సిద్ధివినాయక స్వామి ఆలయంలోని అన్నదాన ట్రస్టుకు సోమవారం అనపర్తి మండలం రామవరం గ్రామానికి చెందిన కర్రి వెంకటరెడ్డి, అరుణ దంపతులు రూ.1,11,111 విరాళం సమర్పించారు. వీరికి అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ సూర్యనారాయణ స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

నిర్మాణాల్లో ప్రమాణాలు పాటించాలి

ద్వారపూడి: నిర్మాణాల్లో నాణ్యత, ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సూచించారు. మండపేట మండలం ఇప్పనపాడు గ్రామంలో సోమవారం నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు. కూటమి ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై ప్రధానంగా దృష్టిసారించిందన్నారు. తెదేపా, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు సత్యనారాయణరెడ్డి దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, మనోజ్‌రెడ్డి

అనపర్తిలో జెండా ఊపి యాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

భూసార పరిరక్షణకు ప్రకృతి సాగే మార్గం

అనపర్తిలో వ్యవసాయ విజ్ఞాన యాత్ర ప్రారంభం

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకంతో భూమి నిస్సారమవడమే కాకుండా మానవాళి ఆరోగ్యం కూడా దెబ్బతింటోందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. భూసారాన్ని కాపాడుకుంటూ మనుగడ సాగించడానికి ప్రకృతి వ్యవసాయమే సరైన మార్గమని చెప్పారు. వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్ జిల్లాల వ్యవసాయ విజ్ఞానయాత్రను సోమవారం అనపర్తి పంచాయతీ కార్యాలయం వద్ద ఆయన ప్రారంభించి మాట్లాడారు. రసాయన రహిత సాగును ప్రోత్సహించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశమన్నారు. ఎరువుల వాడకానికి అలవాటుపడిన రైతుల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో వ్యవసాయ విజ్ఞాన యాత్రను ప్రారంభించినట్లు వివరించారు. అనపర్తి సబ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 110 మంది రైతులను మార్టేరులోని వ్యవసాయ పరిశోధన సంస్థకు బస్సుల్లో పంపామని చెప్పారు. అక్కడి పరిశోధన కేంద్రంలో రూపుదిద్దుకుంటున్న నూతన వరి వంగడాలు, ఆధునిక సాగు పద్ధతులు, అంతర్జాతీయ స్థాయిలో వినియోగిస్తున్న ఆధునిక పరిజ్ఞానంపై రైతులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆత్మ కమిటీ ఛైర్మన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుడు కృష్ణ, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ ప్రారంభం

బిక్కవోలు: బలభద్రపురంలో సోమవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బస్‌షెల్టర్‌ను ప్రారంభించారు. ఐ ఫర్ గాడ్ ఫౌండేషన్, విజయప్రసాద్ ఫౌండేషన్ రూ.50 వేల వ్యయంతో షెల్టర్ నిర్మించారు.

వ్యవసాయానికి కూటమి ప్రభుత్వ ప్రోత్సాహం

మండపేట: కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తోందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. అంతర జిల్లాల రైతుల వ్యవసాయ విజ్ఞానయాత్రలో భాగంగా మండపేట నియోజకవర్గం నుంచి 50 మంది ఔత్సాహిక రైతులు సోమవారం మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్రానికి ప్రత్యేక బస్సుల్లో బయలుదేరగా తెదేపా కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునాతన వ్యవసాయ పద్ధతులపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు సదస్సు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. వ్యవసాయ అధికారులు ప్రభాకర్, కె.వి.ఎస్.రమేష్, బి.రవి పాల్గొన్నారు.

రంగంపేట: మార్టేరులోని వ్యవసాయ పరిశోధన స్థానంలో సోమవారం నిర్వహించిన రైతు విజ్ఞాన సదస్సుకు మెట్ట మండలమైన రంగంపేటలోని పలు గ్రామాల నుంచి రైతులు తరలివెళ్లారు. సేంద్రియ, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై విజ్ఞానం పెంచుకునేందుకు రంగంపేట నుంచి ఏర్పాటుచేసిన ప్రత్యేక బస్సులో రైతులు బయలుదేరారు. యాత్రలతో రైతుల్లో విజ్ఞానం మెరుగుపడుతుందని ఆత్మ కమిటీ సభ్యుడు ఉప్పలపాటి బుల్లిదొర వ్యాఖ్యానించారు. భాజపా మండల అధ్యక్షుడు తోట సూర్యభాస్కరరావు, కూటమి నేతలు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు సమస్యకు చెక్..

మండపేటలో వ్యర్థాల నిర్వహణ యూనిట్ నిర్మాణం

మండపేట, న్యూస్‌టుడే: దశాబ్దాలుగా మండపేట పట్టణానికి పెద్ద సమస్యలా మారిన డంపింగ్‌యార్డును పూర్తిగా ఆధునికీకరిస్తున్నారు. యార్డులో పర్వతంలా పేరుకుపోయి ప్రజా ఆరోగ్యానికి పెనుముప్పుగా మారిన చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. త్వరలో రూ.3.05 కోట్లతో వ్యర్థాల ప్రాసెస్ యూనిట్ నిర్మాణాన్ని ప్రారంభించనున్నారు. ఈ ప్రాజక్టు పూర్తయితే పట్టణంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణలో గణనీయమైన మార్పులు వచ్చే అవకాశం ఉంది.

యూనిట్ నిర్మాణానికి చదును చేసిన స్థలం

ప్రస్తుత పరిస్థితి ఇది..

ప్రస్తుతం పట్టణంలోని 36 వార్డుల నుంచి సేకరించిన వ్యర్థాలను ట్రాక్టర్లు, కంపాక్టర్ల ద్వారా డంపింగ్‌యార్డుకు తరలించి అందులో గుట్టలుగా పోస్తున్నారు. ఈ వ్యర్థాల్లో తడి, పొడిచెత్త, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు కలిసిపోవడంతో వాటిని వేరుచేయడం పెద్ద సవాలుగా మారుతోంది. అలాగే చెత్తంతా ఒకేచోట పేరుకుపోవడంతో దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయి. ఇవి పరిసర ప్రాంతాలపై ప్రభావం చూపుతున్నాయి. కొన్ని సమయాల్లో వ్యర్థాలకు నిప్పు పెట్టడం వల్ల వ్యాపించే పొగతో పర్యావరణ కాలుష్యంతో పాటు స్థానికులకు శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయి.

యూనిట్‌లో ప్రాసెస్ ఇలా..

వివిధ వార్డుల నుంచి సేకరించే చెత్తను వేరుచేస్తారు. తడి వ్యర్థాలు, కూరగాయల వ్యర్థాలు, ఆహార పదార్థాల అవశేషాలుగా గుర్తించి వీటిని ఏరోజుకారోజు ప్రత్యేకంగా ప్రాసెస్ చేయడం ద్వారా ఉపయోగకరమైన వర్మీకంపోస్టుగా మార్చే అవకాశం ఉంటుంది. పొడి వ్యర్థాల్లో ప్లాస్టిక్, కాగితాలు, ఇనుము, ఇతర పునర్వినియోగ పదార్థాలను వేరుచేసి రీసైక్లింగ్ యూనిట్‌కు పంపుతారు. వ్యర్థాలను వేరుచేయడం వల్ల డంపింగ్ యార్డులో పేరుకుపోయే చెత్త పరిమాణం కూడా తగ్గుతుంది. ప్రస్తుతం చెత్త నిర్వహణలో ప్రధాన సమస్యగా ఉన్న మిశ్రమ వ్యర్థాలను తగ్గించేందుకు పారిశుద్ధ్య వ్యవస్థను మరింత మెరుగు పరిచేందుకు ఈ ప్రాజెక్టు దోహద పడుతుంది.

పర్యావరణ పరిరక్షణకు ప్రయోజనం..

డంపింగ్‌యార్డులో పేరుకుపోయే వ్యర్థాలతో పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ప్లాస్టిక్ తదితర పదార్థాలు విచ్చలవిడిగా పేరుకుపోతే భూమి, నీటి వనరులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. తడిపదార్థాలు కుళ్లిపోవడం వల్ల దుర్వాసన సమస్యలు, శ్వాసకోశ సమస్యలు ఉత్పన్నమవుతాయి.

త్వరలోనే పనులు ప్రారంభం..

త్వరలోనే ప్రాసెస్ యూనిట్ నిర్మాణ పనులను ప్రజా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించనున్నారు. చెత్తను ఎప్పటికప్పుడు ప్రాసెస్ చేసి.. వ్యర్థాలను కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్మించే పవర్ ప్లాంట్‌కు తరలించనున్నాం. వ్యర్థాల తొలగింపుతో ఖాళీ అయిన స్థలాన్ని ఉద్యానవనంగా తీర్చిదిద్దుతాం.

- టి.వి.రంగారావు, మున్సిపల్ కమిషనర్, మండపేట

చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే డీఎస్సీలు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రంలో డీఎస్సీలు నిర్వహించి.. పారదర్శకంగా ఉద్యోగాలు ఇచ్చారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి మండలం రామవరం ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయుడు నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి ఉద్యోగ విరమణ సభలో సోమవారం ఆయన మాట్లాడారు. తెదేపా ఇన్‌ఛార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డితో కలిసి సత్యనారాయణరెడ్డి దంపతులను సత్కరించారు. చంద్రబాబు మొట్టమొదటి సారిగా డీఎస్సీని నిర్వహించిన తొలి బ్యాచ్‌లోనే సత్యనారాయణరెడ్డి ఎంపికై ఉపాధ్యాయ ఉద్యోగం పొందారన్నారు. గత పాలకులు డీఎస్సీని కూడా రాజకీయం చేయడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. ◗ అనపర్తి పంచాయతీ కార్యాలయంలో ఆఫీసు సబార్డినేట్‌గా సేవలందిస్తూ ఉద్యోగ విరమణ చేసిన ఇండిగిమిల్లి భాస్కరరావును ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, కూటమి నాయకులు, అధికారులతో కలిసి ఘనంగా సత్కరించారు.

విద్యార్థుల భవిష్యత్తుకు పునాది ఉపాధ్యాయుడే

లచ్చయ్య దంపతులను సత్కరించిన ఉపాధ్యాయులు

పెదపూడి, న్యూస్‌టుడే: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రధాన పునాది ఉపాధ్యాయుడే అని ఎంఈవో-1 జి.విశ్వనాథం అన్నారు. సోమవారం పెదపూడిలోని గాంధీ స్మారకోన్నత ప్రభుత్వ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు గొర్రెల లచ్చయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన సత్కార సభలో ఆయన మాట్లాడారు. ఎంఈవో-2 పీవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ ఓర్పు, సహనం, వినయంతో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని సూచించారు. అనంతరం లచ్చయ్య దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉదయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం దుర్గా పీఠంలో వరుణ యాగం

అంగర: కపిలేశ్వరపురం దుర్గా పీఠంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. పీఠాధిపతి భాస్కర స్వామీజీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న వరుణ యాగం సోమవారంతో ముగిసింది. మహా పూర్ణాహుతి, చండీ హోమం, లక్ష రుద్రాక్షల పూజలను శాస్త్రోక్తంగా జరిపించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల నుంచి ప్రజలను కాపాడాలని కోరుతూ వరుణ యాగం నిర్వహించినట్లు పీఠాధిపతి భాస్కర స్వామీజీ తెలిపారు.

ద్వారపూడి రైల్వేస్టేషన్ అభివృద్ధికి కృషి

రైల్వే అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగేశ్వరరావు

మండపేట, ద్వారపూడి: అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏకైక రైల్వేస్టేషన్‌గా గుర్తింపుపొందిన ద్వారపూడి స్టేషన్‌ను అమృత్ భారత్ పథకంలో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చెప్పారు. గత సంవత్సరంలో మరమ్మతులు, చేయాల్సిన పనులకు సంబంధించి రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాథుర్‌తో కలిసి రైల్వేస్టేషన్‌ను సందర్శించి పనులపై సూచనలు చేశారని వివరించారు. ఈ మేరకు చేపట్టిన పనులను పరిశీలించడానికి తాను రాగా సాధారణ, వెయిటింగ్ హాల్‌లను వెంటనే శుభ్రం చేయించారని చెప్పారు. సిమెంట్ రోడ్డు పనులు, కోచ్‌ల సమాచారాన్ని తెలిపే బోర్డులను రెండు నెలల్లో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని స్టేషన్ అధికారులు వెల్లడించారు. ఎమ్మెల్యేతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రాజకీయం చేయడం సరికాదు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న సలాది శశిభవ్యత పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి రాజకీయం చేయడం సరికాదని ఏఎంసీ మాజీ ఛైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు అన్నారు. అనపర్తి మండలం దుప్పలపూడిలో సోమవారం ఆమెను కూటమి నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. నాలుగేళ్లుగా ఆమె ఆరోగ్యం సరిగా లేనప్పుడు వైద్యుడైన మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి ఎందుకు ఆర్థికసాయం, చికిత్స చేయలేదని ప్రశ్నించారు.

నేడు పోలమ్మతల్లి ఆవిర్భావ దినోత్సవం

రాయవరం: రాయవరం గ్రామదేవతగా భక్తుల నీరాజనాలందుకుంటున్న పోలమ్మతల్లి ఆవిర్భావ దినోత్సవం మంగళవారం నిర్వహించనున్నారు. శ్రావణమాసం మూడో మంగళవారం తుల్యభాగ నదీతీరంలో పోలమ్మతల్లి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు రాయవరం ఎంపీపీ, ఆలయ కమిటీ అధ్యక్షుడు నౌడు వెంకటరమణ తెలిపారు. శ్రావణ మంగళవారాన్ని పురస్కరించుకుని అమ్మవారి ఆలయాన్ని లక్ష గాజులతో అలంకరించి వాటిని బుధవారం మహిళా భక్తులకు పంపిణీ చేస్తామన్నారు.

పదవీవిరమణ సన్మాన మహోత్సవ శుభాకాంక్షలు

శ్రీమతి తాతపూడి బేబితల్లి గారు
స్కూల్ అసిస్టెంట్, సోషల్ టీచర్
S.D.B. Z.P.P. Girls హైస్కూల్, అనపర్తి

40 సం॥లుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసి, ఎంతోమంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్ది, ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డులను, ప్రశంసలను పొందిన మంచిమనిషి శ్రీమతి తాతపూడి బేబితల్లి గారు పదవీ విరమణ చేసిన సందర్భంగా నేడు సన్మానం జరుపుకుంటున్న శుభవేళ వారికివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

వేమగిరి శ్యాంసన్, Retd. P.S.H.M
వేమగిరి ఆరంజ్యోతి
వేమగిరి అనుపమ, J.L. in C.S.E.
వేమగిరి రాకేష్ కుమార్, D.L. in Hindi
వేమగిరి వెన్నెల స్రవంతి
మోర్త మాన్విక్ మౌర్య
వేమగిరి సహస్ర

పంపన కిషోర్ కుమార్, Retd. LFL HM
శ్రీమతి B.V.పద్మకుమారి, S.A. (M)
ZPHS, Old Town, అనపర్తి

పాస్టర్ తాతపూడి కామేశ్వర డాక్టర్ బాబు, M.Sc, Ag
B.శిరోమణి, M.A., S.A. Hindi
తాతపూడి షాలీమ్‌రాజ్
తాతపూడి ప్రిన్స్ జాషువ

P.మాసిలామణి, Retd. P.S.H.M
P.రూప, టీచర్
నిస్సీ, జెస్సీ

వీధి శ్యామ్‌ప్రసాద్, SGT
వీధి అనిత, PRC పురం

B.కరుణ, GHM
SLN ZPPHS, రాజవోలు

కరిణి శిరీషా, S.A. English
PM Shri SDB ZPP Girls High School, Anaparthi

M.సురేష్, S.A. (BS)
M.విరోనిక
ZPHS, Old Town, అనపర్తి

కొల్లి రాజశేఖర్ బాబు
S.A. Maths
పెర్సి, నితిన్, వసంత్

V.V.నరసారెడ్డి
S.A. Maths, కొప్పవరం
నీలం శ్రీనివాస్
SGT, అనపర్తి

A.G.V.మల్లేశ్వరరావు
S.A., ZPHS, వేమగిరి
సత్తి సూర్యనారాయణరెడ్డి
S.A. Social, ZPPGHS, అనపర్తి

వాడపర్తి శ్రీనివాసు
S.A. (BS)

మానేపల్లి నాగార్జున
S.A. (MATHS)

పొంచి ఉన్న ప్రమాదం

వారధి వద్ద కుంగిపోయిన అంచు

కొజులూరు మండలం జగన్నాథగిరి గ్రామంలోని తోట త్రిమూర్తులు వారధిపై తర్లం నూడి వెళ్లే మలుపులో వంతెన అంచు కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ మలుపులో వాహనం ఏ మాత్రం అదుపుతప్పినా నేరుగా కాలువలోకి వెళ్లిపోతుంది. వంతెన మీదుగా నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎప్పుడే ప్రమాదం సంభవిస్తుందోనని వారంతా తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని రోడ్లు, భవనాల శాఖ ఏఈ లక్ష్మిప్రసన్న వద్ద ప్రస్తావించగా వెంటనే పరిశీలించి అంచులు పటిష్ఠం చేసే పనులు చేయిస్తామని పేర్కొన్నారు.

– న్యూస్‌టుడే, కాజులూరు

దాతల సాయం.. ప్లాంట్ గాలిలో దీపం

రామచంద్రపురం మండలం అన్నాయిపేట గ్రామంలో రోటరీ క్లబ్ సౌజన్యంతో జల కల్యాణం పేరిట ఏర్పాటుచేసిన వాటర్‌ప్లాంట్ నిర్వహణ కొరవడి మూలకు చేరింది. దాదాపు ఏడాది క్రితం పంచాయతీ పాలకవర్గం ప్రోత్సాహంతో ఎంపీపీ పాఠశాల స్థలంలో దీన్ని నెలకొల్పారు. ప్రారంభించిన కొత్తలో గ్రామస్థులు ప్లాంట్ నుంచి శుద్ధ జలాలను ఉచితంగా తీసుకువెళ్లేవారు. ప్రస్తుతం మోటార్ పాడయిపోయి ప్లాంట్ పనిచేయడం లేదు. పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులు చేయిస్తే గ్రామస్థులకు ఉపయుక్తంగా ఉంటుందని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ద్రాక్షారామ

బాల్యం నుంచే ఆరోగ్యంగా పెరగాలి..

పెదపూడి, న్యూస్‌టుడే: విద్యార్థులు బాల్యం నుంచే ఆరోగ్యంగా పెరగాలని ఐసీడీఎస్ మండల విస్తరణాధికారి వి.వి.ఆరుణశ్రీ అన్నారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సోమవారం పెదపూడిలోని గౌతమ్ స్కూల్ విద్యార్థులకు పలు అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. పునాది దశలోనే క్రమశిక్షణ, ఆరోగ్య సూత్రాలు పాటిస్తే భవిష్యత్తంతా బాగుంటుందన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు మీ వంతు సహకారం అందించాలని కోరారు. మహిళల రక్షణకు ఎన్నో చట్టాలు ఉన్నాయని చెబుతూ కొన్నింటిపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశలోనే పోషకాహారం తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో అనర్థాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై సురేష్‌బాబు

మత్తు పదార్థాలతో భవిత అంధకారం

రాయవరం, న్యూస్‌టుడే: గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు వినియోగిస్తే భవిత అంధకారంగా మారుతుందని రాయవరం ఎస్సై డి.సురేష్‌బాబు చెప్పారు. సోమవారం సోమేశ్వరంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాయి దయామణి అధ్యక్షతన 'మాదక ద్రవ్యాల అనర్థాలపై' పోలీస్ శాఖ నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాలకు ఎక్కువగా యువత ఆకర్షితం కావడం ఆందోళన కలిగిస్తోందని, వాటికి బానిసైతే అనారోగ్యంతో పాటు కుటుంబం ఇబ్బందులు పడతుందన్నారు. గ్రామంలో మత్తు పదార్థాల వినియోగం, నిల్వ, అక్రమ రవాణాపై సమాచారం అందించాలని ఈగల్ బృందం ఏఎస్సై అప్పారావు విద్యార్థులకు సూచించారు. పోక్సో చట్టంతో పాటు బాలికల రక్షణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్థల వివాదం.. పరస్పరం ఫిర్యాదులు

బిక్కవోలు: ఇంటి స్థలం విషయమై ఇరువర్గాల మధ్య వివాదం నెలకొని చివరికి కొట్లాటకి దారితీసి పరస్పరం కేసులు నమోదు చేసుకునే వరకు వెళ్లింది. గతంలో అదే స్థలంపై వివాదం, ఘర్షణ జరిగి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదై న్యాయస్థానంలో వివాదం నడుస్తున్నా ఒకరిపై ఒకరు దాడి చేసుకుని మళ్లీ పరస్పరం కేసులు పెట్టుకున్నారు. తాజాగా జరిగిన ఘర్షణపై పోలీసుల వివరాల ప్రకారం.. తొస్సిపూడి గ్రామంలోని సర్వే నంబర్ 97/16లో రెండు సెంట్ల స్థలం విషయమై బంధువుల మధ్యే వివాదం నెలకొంది. మొదటి కేసులో చెక్కా సందీప్ ఫిర్యాదుతో చెక్కా శ్రీనివాస్, అతని కుమారుడు సుధీర్‌చంద్రపై పోలీసులు కేసు నమోదుచేశారు. రెండో ఘటనలో చెక్కా శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు చెక్కా సందీప్, ఆయన తల్లి మంగను నిందితులుగా పేర్కొంటూ కేసు నమోదు చేశారు. ఇరువర్గాలు పరస్పరం దాడులకు దిగి గాయాలతో అనపర్తి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందగా ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా పోలీసులు కేసు నమోదుచేశారు.

శ్మశానవాటిక అభివృద్ధి పనులు ప్రారంభం

బిక్కవోలు: బలభద్రపురంలోని శ్మశానవాటిక అభివృద్ధికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పరిషత్ నుంచి రూ.4 లక్షలు, పంచాయతీ నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించానని, మరో రూ.36 లక్షల వరకు గ్రామపెద్దలు, దాతలు సమకూర్చి రూ.50 లక్షలతో అత్యాధునికంగా నిర్మించుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ తేతలి సుమ, గ్రామ పెద్దలు నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి, దత్తుడు సుబ్బారెడ్డి, పురుషోత్తమ రెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

రంగంపేటలో దళితుల వినతి..

రంగంపేట: మండలంలోని చాలా గ్రామాల్లో దళితులకు ప్రత్యేకంగా శ్మశానవాటికలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయా వర్గాలకు చెందిన ప్రతినిధులు పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని శ్మశానవాటికలకు కేటాయించాలని కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో ఈ మేరకు వినతిపత్రం అందించారు. వడిశలేరు, వీరంపాలెం, ముకుందవరం, కోటపాడు, జి.దొంతమూరు, వెంకటాపురం, బాలవరం గ్రామాల్లో దళితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంఘం నాయకుడు వెంకటరమణ తహసీల్దార్ పాపారావుకి వివరించారు.

పల్లెల్లో అభివృద్ధే కూటమి లక్ష్యం

మండపేట, ద్వారపూడి, న్యూస్‌టుడే: గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. కూటమి రెండేళ్ల పాలనలో భాగంగా సోమవారం ఇప్పనపాడులో ఆయన ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. అంతకు ముందు రూ.1.58 కోట్లలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. కరపత్రాలు ఇంటింటా పంపిణీ చేశారు. ఏపీఐడీసీ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పేదల గుడిసెలు దౌర్జన్యంగా తొలగించారు

మండపేట: అభివృద్ధి పనులకు తాను వ్యతిరేకం కాదని, పేదల గృహాలు దౌర్జన్యంగా తొలగించడం సరికాదని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జలవనరుల శాఖకు చెందిన రూ.5 కోట్ల విలువైన స్థలాన్ని తెదేపాకు చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

దూషణలపై ప్రశ్నించినందుకు దాడి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: తన పెదనాన్నను ఎందుకు దూషిస్తున్నావని నిలదీసిన వ్యక్తిపై మరో వ్యక్తి తీవ్రస్థాయిలో దాడికి పాల్పడిన ఘటన అనపర్తి మండలం దుప్పలపూడిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సిరసపల్లి శ్రీనివాస్ జి.మామిడాడలోని సత్తెమ్మతల్లి ఆలయం వద్ద జరిగిన కార్యక్రమానికి హాజరై తిరిగి స్వగ్రామానికి రాగా అదే సమయంలో తన పెదనాన్న సిరసపల్లి నాగేశ్వరరావును గ్రామానికి చెందిన టీడీపీ రెడ్డి అసభ్య పదాలతో దూషిస్తూ కనిపించాడు. ఎందుకు తిడుతున్నావని శ్రీనివాస్ అతన్ని ప్రశ్నించారు. దీంతో ఆగ్రహానికి గురైన ఆయన శ్రీనివాస్‌ను రోడ్డుపై ఈడ్చుకుంటూ దాడిచేశాడు. తీవ్ర గాయాలైన అతన్ని కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. బాధితుడి ఫిర్యాదుతో అనపర్తి అదనపు ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి

వరప్రసాద్‌రెడ్డి

బిక్కవోలు, న్యూస్‌టుడే: పందలపాకకు చెందిన నల్లమిల్లి వెంకట వరప్రసాదరెడ్డి (54) ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందారు. ఆదివారం రాత్రి కొమరపాలెం లోని కాలువలో ఆయన పడిపోగా సోమవారం ఉదయం మృతదేహాన్ని స్థానికులు గుర్తించి అతని భార్య నిర్మలకు సమాచారం అందించారు. ఈ మేరకు భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు మృతదేహాన్ని వెలికితీయించి కేసు నమోదుచేశారు. ప్రసాదరెడ్డి ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో అనపర్తి వెళతానని ఇంటిలో చెప్పి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. ఎంతసేపటికీ ఆయన తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆ మార్గంలో వెతకగా కాలువ ఒడ్డున ద్విచక్ర వాహనం కనిపించింది. దీంతో ఆయన ప్రమాదవశాత్తు కాలువలో పడి ఉండొచ్చని అనుమానించారు. సోమవారం ఉదయం తొస్సిపూడి లాకుల సమీపంలో మృతదేహం లభించడంతో పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

పదవీవిరమణ మరియు సన్మాన మహోత్సవ శుభాకాంక్షలు

నలభై వసంతాల నీ ఉద్యోగ పర్వం...
జ్ఞాన సేవా సౌరభం...
విద్యను అందించడమే నీ ధ్యేయం...
అందరినీ 'వినూత్నం'గా పలకరించడమే నీ అభిమతం...
మమతల చిరునవ్వే నీ ఆయుధం...
ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి, స్ఫూర్తిని పంచి, నీ కర్తవ్యాన్నే దైవంగా భావించి, విజయాలకు బాటలు వేసి, ఎందరెందరో హృదయాలలో చెరగని ముద్రవేసిన
శ్రీమతి తాతపూడి బేబితల్లి గారికి
MA., B.Ed., SA - Social
పదవీ విరమణ శుభాకాంక్షలు.
విశ్రాంత జీవిత అధ్యాయానికి అనంతమైన ఆనంద శుభాకాంక్షలు.

శ్రీమతి తాతపూడి బేబితల్లి గారు
MA., B.Ed., SA - Social
PM SHRI SDB ZPPGHS, Anaparthi

ప్రేమతో... కుటుంబసభ్యులు

భర్త: పలివెల గెర్షోన్ కుమార్‌బాబు (లేటు), Retd. Teacher
కుమార్తెలు: విద్య, వినూత్న
అల్లుడు : ఉండ్రాసి సురేంద్ర మహదేవ్, Sr. Manager, BOI
మనుమలు : హనన్, హన్సి మరియు బంధుమిత్రులు

(c) eenadu